

16వ పేజీలో...

## మహావైభవంగా మేడారానికి రంగం సిద్ధం

ఆధునీకరణకోసం రంగం సిద్ధం చేసిన ప్రభుత్వం

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 21, జూలై 2025 16 పేజీలు



# పాఠశాలలకు.. గ్యాస్ కనెక్షన్‌లు

2 లో..

- ఇక గ్యాస్‌పై భోజనం తయారీ
- కట్టెల పొయ్యిలకు స్వస్తి
- పాఠశాలలకు చేరిన వంట పాత్రలు
- ఆగస్టు 15 నాటికి పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో

గృహాల్లో, హోటల్స్ లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఎక్కడ చూసినా గ్యాస్ పైనే వంటలు తయారీ చేస్తున్నారు. గ్యాస్ కనెక్షన్ లేని వారంటూ లేరు. కేంద్ర ప్రభుత్వము వివిధ పథకాల కింద ప్రజలకు, విద్యాసంస్థలకు, వసతి గృహాలకు గ్యాస్ కనెక్షన్స్ అందజేస్తుంది. కట్టెల పొయ్యి పై వంటలు తయారు చేసే పరిస్థితి ఎక్కడా లేదు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఎక్కడ చూసినా వంట గ్యాస్ దర్శనమిస్తున్న సంగతి తెలిసింది. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో పనులతో బిజీగా గడిపే ప్రజలు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ గ్యాస్ లేకపోతే ఇబ్బందులు పడుతున్నారు. సమయం ఆదా కావాలంటే తక్కువ సమయంలో గృహాల్లో పనులు పూర్తిచేసుకుని ఉద్యోగాలకు, వ్యాపారాలకు వివిధ పనులకు వెళ్లాలంటే గ్యాస్ పొయ్యిలు తప్పనిసరి అయింది. అందుకే ప్రభుత్వాలు విరివిగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తూ అడిగిన వారందరికీ అందజేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము సబ్సిడీ కూడా ఇస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వము గృహజ్యోతి పథకం ద్వారా 500 రూపాయలకు సిలిండర్ అందిస్తుంది. దీంతో ఎంతోమందికి ప్రయోజనం కలగడంతో పాటు గ్యాస్ కనెక్షన్ల సంఖ్య కూడా పెరుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ గురుకుల పాఠశాలల్లో సైతం గ్యాస్ పైనే వంటలను తయారు చేస్తూ సకాలంలో పిల్లలకు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా భోజనం తయారీకి గ్యాస్ కనెక్షన్లను ఇచ్చేందుకు ప్రభుత్వము నిర్ణయించింది.

తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఆవిర్భవించింది. నాటినుండి మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలల్లో మహిళా ఏజెన్సీల సభ్యులు కట్టెల పొయ్యిల మీద తయారు చేస్తున్నారు. దీంతో నానా ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. విపరీతమైన పొగతో భోజనం తయారు చేస్తున్న మహిళలు అవస్థలు పడుతున్నారు. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో పొయ్యిల మీద మధ్యాహ్న భోజనాన్ని తయారుచేసిన మహిళలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం కట్టెల పొయ్యిల మీదనే మధ్యాహ్న భోజనం తయారు చేసి విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ కట్టెల పొయ్యి మీద భోజనం, కూరలు తయారు చేసే సమయంలో తీవ్రమైన పొగ మహిళలను ఇబ్బందులకు గురిచేస్తుంది. పలు పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయటే వంటలను తయారు చేస్తున్నారు.



# విద్యా రంగంలో.. వినూత్న మార్పులు

16 లో..

- "యు సీటింగ్ " ఆసక్తికరమైన ప్రయోగం
- విద్యావ్యవస్థలో మార్పులు రావాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతీవిద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెంచుకొని ప్రభుత్వం "యు సీటింగ్ " పద్ధతికి ఆదేశాలు జారీ చేసిందని, ఇందుకు అనుగుణంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతిగదిలో సీటింగ్ అమరిక "యు" ఆకారంలో ఉండే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యు సీటింగ్ వల్ల విద్యార్థులందరి కాన్సంట్రేషన్ ఉపాధ్యాయుల బోధనవైపు ఉండి వారి అభ్యసన మెరుగవుతుందని అన్నారు.



౯వ పేజీలో...

# అనతిలోనే పతనం ప్రారంభం

-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, జులై 20, ప్రభాతవార్త

అనతిలోనే పతనం ప్రారంభమైనదని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. త్వరలోనే జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని సంగెం, గీసుగొండ మండలాల్లోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత్త స్థాయి సమావేశం ఆదివారం రోజున ఊకల్ క్రాస్‌రెడ్డులోని ఎస్ఎస్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ధర్మారెడ్డి మాట్లాడుతూ ఆదిలోనే హంసపాదం అన్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో



## ప్రమాణ స్వీకారంలో పాల్గొననున్న ఐటీ మంత్రి

## పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు

### (మొదటి పేజీ తరువాయి..)

దీంతో పొగ చుట్టుముట్టుతుంది. విద్యార్థులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాకాలంలో కట్టెల పొయ్యి మీద వంటలు తయారు చేయడం మరింత ఇబ్బందిగా మారింది. కట్టెలు మండకపోవడంతో అవస్థలు పడుతున్నారు. సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వము సర్కారు పాఠశాలలకు వంట గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 15 నాటికి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు అందజేసే ప్రక్రియ పూర్తి చేయించాలని ప్రభుత్వము ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. భోజన పథకం నిర్వహణ మహిళ సంఘాలకు అప్పగించారు. ఏజెన్సీల మహిళలే భోజనాన్ని తయారు చేస్తున్నారు. ఇక గ్యాస్ సరఫరాకు విద్యాశాఖ అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్ని పాఠశాలల్లో భోజన పథకం అమలు జరుగుతుంది ఎన్ని గ్యాస్ కనెక్షన్లు అవసరం అవుతాయో లెక్కలేస్తున్నారు. పక్క కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఏ ఏ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు జరుగుతుందో లెక్కలు తీస్తున్నారు. అందుకు అనుగుణంగా గ్యాస్ కనెక్షన్లు అందజేయనున్నారు. ఇది ఇలా ఉండగా భోజన పథకం నిర్వాహకులకు ప్రభుత్వము గ్యాస్ సిలిండర్, స్టవ్ ఉచితంగా ఇస్తారు. గ్యాస్ మాత్రం భోజన పథక నిర్వాహకులు తెచ్చుకోవాల్సిందే. ప్రాథమిక పాఠశాలలకు ఒక్క భోజనానికి రూ 6.19 పైసలు, ఉన్నత పాఠశాలలకు రూ. 10.67 పైసలు ఇస్తారు. గుడ్డుకు రూ. 6 తో పాటు నెలవారి వేతనం కింద వంట కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడువేల రూపాయలు చెల్లిస్తారు. మధ్యాహ్నం భోజన పథక కార్మికులకు గౌరవ వేతనం కూడా సక్రమంగా ఇవ్వడం లేదని అంటున్నారు. నెలవారీగా బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తున్నామని వాపోతున్నారు. నాలుగైదు మాసాలకోసారి బిల్లులు చెల్లిస్తుండడంతో చేసిన అప్పులకు వడ్డీ చెల్లించడమే సరిపోతుందని కష్టపడినందుకు ఫలితం దక్కటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలల బిల్లులతోపాటుఈ విద్యా సంవత్సరం జూన్ నెల బిల్లులు కూడా మంజూరు కాలేదు. జూలై మాసం కూడా పూర్తికావస్తుంది. నెలల తరబడి బిల్లు లు రాకపోవడం తో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు అంటున్నారు. కాగా వంటల తయారీకి నాణ్యమైన పాత్రలు వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వంట పాత్రలను భోజన పథకం అమలవుతున్న పాఠశాలలకు చేర్చారు. ఇక గ్యాస్ కనెక్షన్లు చేర్చాల్సి ఉంది. జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా స్టీరింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ ఉంటుంది. మండల స్థాయిలో తహసిల్దార్ చైర్మన్ గా మండల కమిటీలను ఏర్పాటు చేస్తారు. త్వరలో సమావేశాలు నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకానికి సంబంధించి గ్యాస్ కనెక్షన్లు అందజేసే ప్రక్రియ ప్రారంభమైంది.

దీంతో భోజన పథక నిర్వహణ ఏజెన్సీల మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. గ్యాస్ సిలిండర్ తో పాటు గ్యాస్ కు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వం భరిస్తే బాగుంటుందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. నిండు సిలిండర్లు అందజేయాలని కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ గ్యాస్ కనెక్షన్లు అందజేస్తుండడంతో కార్మికుల ఇబ్బందులు తొలగుతున్నాయి.

## రాష్ట్రంలో ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించాలి

### కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

### ప్రజాసమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలి

### ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఇక జర్నలిస్టుల సమస్యలపై ఇక పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ పిలుపునిచ్చారు. సాయిరాం గార్డెన్ లో ఆదివారం ఐజెయు అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టిడబ్ల్యూజెయు) పెద్దపల్లి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలాల సమస్య పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై ప్రత్యేక జీవో తీయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డులపై నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.!!ప్రజా!!సమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలని అన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఇంటి స్థలాల కోసం కార్యాచరణ కోసం ఎమ్మెల్యేలకు, కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయాలని, ప్రభుత్వ అక్రిడేషన్ కార్డుల మంజూరు కు జీవో వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం !!టోల్ గేట్ వద్ద ఉచిత వాహన పాస్ ను కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు జర్నలిస్ట్ లకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల పై రాయితీ అయ్యేలా జీవో విడుదల చేయాలనీ, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, ప్రెస్ క్లబ్ లు లేని చోట ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యూనియన్ భవన నిర్మాణానికి స్థల సేకరణ కు వినతి పత్రాలు అందించాలని, తదితర డిమాండ్ల పరిష్కారం పై తీర్మానం చేయడం జరిగింది. అనంతరం రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సమావేశం విజయవంతం చేసినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్, టిడబ్ల్యూజెయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్, రాష్ట్ర మప్సిల్ సభ్యులు సామల హరికృష్ణ, రాష్ట్ర సభ్యులు టికె.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్, కోశాధికారి తగరం రాజు లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, జిల్లా సహాయకార్యదర్శిలు జ్యోతుల ప్రవీణ్, జబ్బార్ ఖాన్, ఈసి మెంబర్లు చింతం కిరణ్ కుమార్, గాదె బాలు, గసిగంటి రవీందర్, మల్యాల రమేష్, పాత్రికేయులు పివీరావు, బండ సాయి శంకర్, కాపర్తి వెంకటేష్, చిలుక సురేష్, పోలు మధు, సూత్రం శ్రీధర్, నల్లూరి లింగయ్య, మల్యాల రమేష్, ఉట్ల తిరుపతి రెడ్డి, ఏకు రవీందర్, దాసరి భరత్, సిద్ధం ప్రదీప్, గాజు తదితరులున్నారు.

## జోష్ నింపిన జగిత్యాల అల్ఫోర్స్ జోష్ సాంస్కృతిక వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:









విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు విద్యా చానా అవసరమని తద్వారా వారికి సమాజంలో సంపూర్ణ అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో "జోష్" పేరుతో నిర్వహింపబడిన జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల సాంస్కృతిక వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు ప్రారంభానికి ముందు వారు ప్రాంగ ణంలో ఏర్పాటు చేసినటువంటి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక స్పృహతో పాటు పలు కళల పట్ల అవగాహన కల్పించాలని మరియు కలల వైభవాన్ని విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయడం ద్వారా వారికి అందులో పాల్గొనడానికి ఆసక్తి వస్తుందని చెప్పారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కనీస అవగాహన ఉండడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం ప్రదర్శించి పాల్గొని ఉపశమనం పొందాలని వారు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొ నడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను సైతం పరిరక్షించిన వారవుతామని వారు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అల్ఫోర్స్ విద్యాసంస్థ లకే సాధ్యమవుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. 1991 లో ప్రారంభమైన అల్ఫోర్స్ విద్యాసంస్థలు నేటికీ తరగని ఉత్సాహంతో విద్యార్థులకు రెట్టింపైన నాణ్యతతో విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసిందని తెలియజేశారు. ..ఇటీవల కాలంలో పలు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటీలలో, ఎన్ఐటీలలో ఐఐఐటీలలో, ఎయిమ్స్ లో సీట్లు సాధించిన విద్యా ర్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి.అదే విధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సైతం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఐఎన్టియుసి 315వ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జనక్



గోదావరిఖని, ప్రభాతవార్త

ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన ఐఎన్ టియుసి 315వ వర్కింగ్ కమిటీ సమా వేశంలో యూనియన్ జాతీయ కార్యదర్శి బి. జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా కార్మి కులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. ఒకవైపు కార్మిక సంక్షేమంపై వాగ్దానాలు చేస్తూనే, మరోవైపు కార్మిక హక్కులను కాలరాసే విధంగా ప్రైవేటీకరణ, కాంట్రాక్టరైజేషన్ వంటి వ్యతి రేక విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని, కార్మిక చట్టాల్లో జరిగిన మార్పులు, సంక్షేమాన్ని, కార్మికుల హక్కుల క్షీణతకు దారితీస్తున్నాయని, అందుకే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## మూడవ డివిజన్‌లో ఘనంగా బోనాలు

### మడిపల్లి మల్లేషను సన్మానించిన స్థానికులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ పాత మూడోవ డివిజన్ పరిధి లోని మేడిపెల్లి గ్రామంలో రజక సంఘం అధ్యక్షులు పోసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం మడేలయ్య, పోచమ్మ బోనాలతో రజక కుటుంబ సభ్యులు బోనాలు ఎత్తుకొని ,డప్పు సప్పులతో, ఆనంద ఉత్సవాల మధ్యన మొక్కులు అప్పగించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగా ఏర్పడిన ఒకటోవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న పురాతనమైన దేవతలను ఈతరానికి పరిచయం చేస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుని బోనాలతో తరలివచ్చిన ప్రతి ఒక్క నా కుటుంబ సభ్యులు రజక సోదరి సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ,కొత్తగా ఏర్పడిన ఒకటోవ డివిజన్ మేడిపెల్లినీ ఏం ఎల్ ఏ సహ కారంతో అభివృద్ధిలో నంబర్ దీవెనలు ఉండాలని అందరూ కూడా ఆయురా రోగ్యాలతో ....సుఖ సంతోషలతో ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, నస్పూరి శ్రీనివాస్, మెరుగు అభిషేక్ తో పాటు యువకులు రజక కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేయాలి

**పార్టీలో కష్టపడిన వారికి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత**

**టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



*తొర్రూరు జూలై 20 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయమని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని సోమారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ దే విజయమని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయభే రి మోగించనున్నామని ధీమా వ్యక్తం చేశారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు స్థానిక ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎవరు అధైర్యపడవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని, గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కూతురు వయసున్న యశస్విని రెడ్డి పై 48 వేల ఓట్ల తేడాతో ఎర్రబెల్లిని చిత్తుగా ఓడించామని అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో అదే ఫలితం బిఆర్ఎస్కు పునరావృతం అవుతుందన్నారు

## హామీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

*నర్సింహులపేట,జూలై 20, ప్రభాతవార్త.*



గతంలో ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష     ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు ఆదివారం మండలంలోని పడమడి గూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం ప్రజలు ఆరోగ్య సంక్షేమం కోసం దరఖాస్తు చేసుకున్న ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన చెక్కులను ఇంటింటికి వెళ్లి అందించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర సహకారంతో పడమటి గూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాపరెడ్డి ఏక సాయిలు ఉపేందర్ గౌడ్ మధు సైదులు బషీర్ అశోక్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు, నిరుద్యోగులకు చేయూత

*నరసింహుల పేట,జూలై 20 ప్రభాతవార్త*



రైతులు నిరుద్యోగ యువతకు చేయూత కల్పించడమే నా జీవిత లక్ష     ్యంకిసాన్ పరిహార వ్యవస్థాప అధ్యక్షులు నానావత్ భూపాల్ నాయక్ అన్నారు. ఆదివారం కొరివి మండలం సూదనపల్లి గ్రామంలో కిసాన్ పరిహార ఫామ్ ల్యాండ్లో నిర్వహించిన పాత్రికేయ మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కిసాన్ పరిహార ఎల్లప్పుడు అండగా ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ రైతులు పండించిన పంటలు ప్రత్యేకమైన గోధుమలు ఏర్పాటు చేసి కిసాన్ పరివార్ రైతు కష్టాలు ఎల్లప్పుడూ పాలుపంచుకుంటున్నారు దీంతో పాటు ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులకు తన కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు నిరుపేద విద్యార్థులకు వారు చదువు భవిష్యత్తు కోసం కృషి చేస్తానని దీంతోపాటు జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధన తో పాటు జర్నలిస్టులకు కష్టం వచ్చిన తను తోడుంటానని జిల్లాలోని ప్రతి జర్నలిస్టుకు ఒక ప్రత్యేకమైన బీమా కార్డును అందజేస్తానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో బాలుచహాన్ నున్న రమణ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

*నెల్లికుదురు, జూలై 20, ప్రభాతవార్త*



దేశవ్యాప్తంగా ఉన్న 43 కేంద్ర విశ్వవిద్యాలయాల్లో దాదాపు 6,500 ఫ్యాకల్టీ మరియు బోధనేతర పోస్టులు ఖాళీగా ఉండటం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వానికి విద్య పట్ల ఉన్న నిరక్ష     ్య వైఖరిని తెలియజేస్తోందని పేదల రిజర్వేషన్ పోరాట సమితి (పీఆర్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు గిరగాని బిక్షపతి గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లోని ఈ ఖాళీలు విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న నిరాదరణకు నిదర్శనమని ఆయన అన్నారు. ప్రైవేట్ మరియు డీమ్డ్ యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ, ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత బీజేపీ సర్కార్కే దక్కుతుందని బిక్షపతి గౌడ్ విమర్శించారు. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండే ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరచడం ద్వారా, బీజేపీ ప్రభుత్వం ఉన్నత విద్యను కేవలం ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉండేలా చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, తమ సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని గిరగాని బిక్షపతి గౌడ్

## ధ్వజస్థంభ యంత్రప్రతిష్ట ఆహ్వానం

*నెల్లికుదురు,జూలై 20,ప్రభాతవార్త*



మండల కేంద్రం నెల్లికుదురులో ధ్వజస్థంభ యంత్రప్రతిష్ట ఆహ్వానం తెలిపేందుకుగాను ఇంటింటికి బాజబజంత్రీతో కలిసి వెళ్ళి ఆహ్వాన పత్రికను అందచేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సంధర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ....శ్రీ విశ్వాసనామ సంవత్సరం శ్రావణ శుద్ద చవితి సోమవారం తేది 28నుండి సప్తమి గురువారం 31వ తారీఖు వరకు శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్థంభ యంత్రప్రతిష్ట, నవగ్రహా, సుబ్రమాణ్యస్వామి, వాసవిమాత ప్రతిష్ట, దేవాలయ సంప్రోక్షణ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ వెలుకూచి సోమశేఖరశర్మ, నాగయ్యశాస్త్రిల ఆధ్వర్యంలో అంగరంగ వైభోవంగా నిర్వహించుకునే ఈ కార్యక్రమానికి ఆలయ దాతలు, భక్తులు, గ్రామంతో పాటు వివిద గ్రామాల స్వామివారి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పండితులు వెల్కూచి ప్రకాష్ శర్మ, వెంకన్న శాస్త్రి, భక్తులు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, గడ్డం యాలాద్రీ, ఆకుల వెంకన్న, దంపతులు వెన్నాకుల ఉపేందర్సరిత, బచ్చు నాగేశ్వర్రావు, వెన్నాకుల మహేష్, వల్లపు నాగరాజు, మద్ది బాస్కర్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 20*



పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకుని అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే మండల కేంద్రానికి చెందిన ఆవుల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిన్ననాటి స్నేహితులు 198990 లో చదివిన10 వ తరగతి ఇనుగుర్తి జడ్పీహెచ్ఎస్ మిత్ర బృందం అంతా కలిసి ఒక లక్ష రూపాయలు ఆవుల వెంకన్న కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రుడి మరణం ఎంతో బాధించిందని కావున అందుకు మిత్ర బృందం తరుపున వారి కుటుంబానికి ఎంతో కొంత కుటుంబానికి ఆసరాగా ఆర్థిక చేయూతనిస్తు వారి కుటుంబానికి అండగా ఉండాలని మా వంతు సహాయంగా అందించామని మిత్ర బృందం తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు,

## అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమై చర్యలు

**సీఐ రవికుమార్**

*గార్ల జూన్20. ప్రభాత వార్త :*

మండలంలో బుద్ధారం తండాలో పోలీస్ ఆధ్వర్యంలో కార్టన్ సెర్చ్ నిర్వహించారు అసాంఘిక చర్యలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షి     ంచేది లేదని భాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని గార్లబయ్యారం సిఐ బి.రవికుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ ఆదేశాల మేరకు మండలం లోని బుద్దారం తండాలో పోలీసుల అధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇండ్లలో గుడుంబా, బెల్లం



పానకం, కొన్ని మద్యం సీసాల ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు శాంతి భద్రతల పరిరక్షణలో బాగంగా కార్టన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని తెలిపి, ప్రజలకు నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైంల పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలు, గంజాయి తీసుకోవడం వలన కలిగే అనర్ధాలు, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, కొత్తచట్టాల పై అవగాహన, మూఢ నమ్మకాలు, మైనర్ లకు డ్రైవింగ్ ఇస్తే కలిగే నష్టాలు, బాల్యవివాహాలు గురించి, ఆత్మహత్య ల వలన ఆనర్ధాలు తదితర అంశాలపై వివరించి అవగాహన కల్పించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్సై షేక్ రియాజ్ పాషా, బయ్యారం ఎస్సై. తిరుపతి, ప్రొహిబిషన్ ఎస్సై మహబుబీ, ఏఎస్సై రవీందర్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.




# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

## ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి

కాటారం, జూలై 20, ప్రభాతవార్త

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక 27 జులై 2025 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు సంబందించిన సన్నాహాక సమావేశాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక నాయకులు మాట్లాడుతూ..అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజుడం, గ్రీన్ హంట్, ఆపరేషన్ సమాధాన్, ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను



అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో భాగంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణు!!క మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు, దళితులు, మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన, విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు ముడిమడుగుల మల్లన్న, దాముక లక్ష్మణ్, టి. రత్నకుమార్, బాలసాని రాజయ్య, గుమ్మడి కొమురయ్య , రామిళ్ళ బాపు, పీక కిరణ్, ఐత బాపు, లెనిన్, ఆదివాసీ నాయకులు సుంకరి మల్లేష్, పోలం రాజేందర్, సోదుల శంకర్, కత్తెర్ల మధునయ్య, అక్కల బాపు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభా కాటారంలో దరఖాస్తులకు ఆహ్వానం

### ప్రత్యేక అధికారిణి చల్ల సునీత వెల్లడి

కాటారం, జూలై 20, ప్రభాతవార్త



కస్తూరిభా కాటారంలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు కోరడమైనదని ప్రత్యేక అధికారిణి చల్ల సునీత ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ బైపీసీలో 10 సీట్లు, ఎంపీసీలో 20 సీట్లు, 6వ తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కావున సంబంధిత విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక అధికారిణి చల్ల సునిత కోరారు.

## గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన కామిడీ శ్రీనివాస్ రెడ్డి

కాళేశ్వరం, జులై 20, ప్రభాతవార్త




మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన కోట రాజబాబును ఆదివారం డీసీసీ ప్రధాన కార్యదర్శి కామిడీ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేశారు. మహాదేవపూర్ మండల కేంద్రం నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పదోన్నతి కల్పించిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మహాదేవపూర్ మండల అధ్యక్షురాలు బందెల సత్తమ్మ, కాటారం మాజీ జెడ్పిటిసి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## సతీసమేతంగా స్వామి వారిని దర్శించుకున్న డిఎస్పీ సూర్యనారాయణ

కాళేశ్వరం, జులై 20, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆదివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేక కార్యక్రమాలు చేశారు. శుభానందదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేశారు. వారి వెంట కాళేశ్వరం ఎస్సై గన్ రెడ్డి తమాషారెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఆర్థికసాయం అందించిన ధన్వాడ గ్రామ మిత్రులు

కాటారం, జూలై 20, ప్రభాతవార్త

కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన బోడ శ్రీధర్ కూతురు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్న నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీధర్ కు ఆర్థిక స్తోమత లేక, చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతుండడంతో ధన్వాడ గ్రామానికి చెందిన స్నేహితులు గ్రామ పెద్దలు మరియు శ్రేయోభిలాషులు 73,400 రూపాయలు ఆర్థికసాయం కింద బోడ శ్రీధర్ కి ఆదివారం హాస్పిటల్ లో అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శాఖాంబరిదేవి అలంకరణలో దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి

పాల్వంచ టౌన్, జూలై 20 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలం కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో అమ్మవారిని శాఖాంబరిదేవిగా అలంకరించే కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని ఆదివారం పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, దాతలు సమర్పించిన వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాఖాంబరిదేవి రూపంలో అలంకరించారు. అమ్మవారిని పూర్తిగా శాఖాంబరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారినే కాకుండా దేవాలయమును వివిధ రకాల కూరగాయలు, పండ్లతో, పూల మాలలతో చేసి అలంకరించడం వల్ల దేవాలయం శోభాయమానంగా కనిపించడం భక్తులు ఆహ్లాదం చెందారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు. ఆదివారం సెలవుదినం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి అదే విధంగా భద్రాచలం వెళ్లే భక్తులు కూడా రావడం వల్ల దేవాలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో రజినీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్‌బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, శనిగరపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్‌లు పర్యవేక్షించారు.

## విద్యార్థులు క్రీడపోటీల్లో రాణించాలి

### - రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

### - జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యతో పాటు క్రీడా పోటీల్లో కూడా రాణించాలని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్, జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన సబ్ జూనియర్స్ బాలురు, బాలికల బాక్సింగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్స్ బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్స్ పోటీలను 15 విభాగాల్లో ఈ నెల 25,26,27వ తేదీల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టును ఎంపిక చేసి జాతీయ సబ్ జూనియర్స్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ జట్టును ఎంపిక చేసినట్టు తెలిపారు. బాలుర విభాగం నుండి ఆర్.గణేష్, ఆర్.ఉదయ్, ఎస్.కె.అసిమ్ ఆలీ, జెస్విత్, వి.సాయి కిరణ్, కె.అరుణ్ కృష్ణ, డి.హేమంత్, కె.మధు, కె.సోహిత్ చంద్ర, బాలికల విభాగంలో ఏ.ప్రవళిక, ఎం.హనిత్య శ్రీ, లోక్షిత, కె.శరణ్య, డి.సుప్రియ, కె.అమృత వర్షిణి, బి.కీర్తన లను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ షమీ ఉద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శివసుబ్రమణ్యం, కోచ్ జి.ఈశ్వర్, సహాయ కోచ్ బానోతు సాగర్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా బాక్సింగ్ క్రీడాకారులకు ఏడు బంగారు పతకాలు

కొత్తగూడెం టౌన్, జూలై 20 - ప్రభాతవార్త:

ప్రగతి మైదానం లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ సెలెక్షన్లలో భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బాక్సింగ్ అసోసియేషన్ స్టూడెంట్స్ ఏడు బంగారు పతకాలు సాధించారు.. పత కాలు సాధించిన వారిలో ఆర్ గణేష్ ( 3335 కేజీల విభాగం), అర్షన్ అలీ (43 46 కేజీల విభాగం), కే జస్విత్ రావు (4649 కేజీల విభాగం ), సాయికిరణ్ (49 52 కేజీల ), కె అరుణ్ కృష్ణ (5558 కేజీలు విభాగం), మదన్ (62 64 కేజీల విభాగం), కే సోహిత్ చంద్ర (70 ప్లస్ కేజీ విభాగంలో) బంగారు పతకాలు సాధించారు...ఈ క్రీడాకారులని భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోరం కనకయ్య(ఎమ్మెల్యే ఇల్లందు) సెక్రటరీ మట్టపర్తి రమేష్, కోచ్ ఆర్ శ్రీనివాస్ మరియు డివైఎస్ఓ పరందమ్మ రెడ్డి అభినందించారు ..ఈ క్రీడాకారులందరూ ఈ నెల 25, 26, 27 తేదీల్లో షేక్ పేట్ లో జరిగే స్టేట్ బాక్సింగ్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.



## కె డి సీ లోఏంటి డ్రగ్ అండ్ నాఅర్కోటిక్స్ పై అవగాహనా సదస్సు

*ప్రభాత వార్త విద్యా విభాగం హన్మకొండ జూలై 20:*

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల ( అటానమస్) హనంకొండ నందు యాంటీ డ్రగ్ కమిటీ మరియు జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర నార్కోటిక్ బ్యూరో వరంగల్ జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించ బడినది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి డాక్టర్ కే పట్టాభి రామారావు మరియు డి.ఎస్.పి సైదులు, యాంటీ నార్కోటిక్ బ్యూరో వరంగల్ ఏరియా మరియు క్షమా దేశ్ పాండే సెక్రెటరీ జిల్లా న్యాయ సేవాసంస్థ హన్మకొండ, రవీందర్ ఇన్స్పెక్టర్ యాంటీ నార్కోటిక్ పోలీస్ స్టేషన్, వరంగల్ హాజరై అవగాహన కలిగించారు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యర్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండటమే కాకుండా సమాజాన్ని చైతన్యవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథి వరంగల్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి డాక్టర్ కే పట్టాభి రామారావు మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలని, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడకానికి అలవాటైతే జీవితం పూర్తిగా నాశనం ఐపోతుందని చట్టపరంగా శిక్షలు కఠినంగా ఉంటాయని, కనీసం ఆరు




నెలలకు తగ్గకుండా రిమాండ్ పంపాల్సి ఉంటుందని తెలియజేశారు. సింథటిక్ డ్రగ్స్, ఇల్లీగల్ డ్రగ్స వాడకమునిషేధమనితెలిపారు .డ్రగ్స విషయంలో పోలీస్ శాఖ మరియు న్యాయశాఖ కఠినంగా ఉంటాయని సూచించారు. తదనంతరం నార్కోటిక్ బ్యూరో వరంగల్ ఏరియా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి సైదులు వీడియోల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కాలేజీ యాంటీ డ్రగ్స కమిటీ కన్వీనర్ డాక్టర్ జి శశికాంత్ సభ్యులు డాక్టర్ ఎం సమత, డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ గన్ సింగ్ మరియు యాంటీ డ్రగ్ కమిటీ విద్యార్థి విభాగపు సభ్యుడైన ఏ గుణవర్ధన్, బి ప్రత్యూష, స్థానిక ఎక్సైజ్ ఎస్సై చందు వెంకన్న మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి రజినీలత, డాక్టర్ ఇందిరా, డాక్టర్ సీతారాం, డాక్టర్ సంధ్యారాణి, స్టాఫ్ సెక్రటరీ ఎం రవికుమార్, డాక్సర్ జే చిన్న మరియు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి వద్ద క్రీడా మైదానంలో ఎస్ పి క్రికెట్ అకాడమీ వారిచే శిక్ష

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూలై 20*

:స్థానిక వడ్డేపల్లి దగ్గర క్రికెట్ స్టేడియంలో ఎస్పీ క్రికెట్ అకాడమీ హనుమకొండ వారిచే నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ కామర్స్ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్!! మోటివేషనల్ స్పీకర్ చే క్రీడాకారులకు "ఆత్మవిశ్వాసంతో క్రీడల్లో రాణించడం ఎలా?" అనే విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో ఆటల్లో పాల్గొనాలని, గెలుపు ఓటములు సాధారణంగా తీసుకోవాలని, ఓటమికి కృంగిపోవద్దని ఓటమి తర్వాత ఉండే గెలుపు కొరకు ప్రయత్నం కొనసాగించాలని, స్థిరత్వంతో కూడిన ప్రయత్నమే ఆటల్లో గెలుపుకు పునాదని తెలియజేసారు. క్రీడాకారులు ఆటల్లో చురుకుగా పాల్గొనడం కాకుండా ఇంటి వద్ద తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో క్రమశిక్షణతో మెలగాలని ,క్రికెట్ అనే ఆట టీమ్ గేమ్ కాబట్టి టీం స్పిరిట్ కొనసాగించాలని టీం స్పిరిట్ వల్ల ఒక క్రీడాకారుడు బాగుండమే కాకుండా క్రీడాకారులందరూ రాణిస్తారని తెలియజేశారు. ఒక చిన్న లక్ష్యం చేరిన తర్వాత ఆపై లక్ష్యానికి ప్రణాళిక రచించు కోవాలని అక్కడికి చేరుకోగానే పైకి



వెళ్ళడానికి మరో ప్రణాళిక రచించాలని ఆ ప్రణాళికను అమలు పరచాలని మంచి పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయిలో గెలుపొందగానే జిల్లాస్థాయి లక్ష్యాన్ని ఏర్పరచు కోవాలని, భవిష్యత్తులో జాతీయ క్రికెట్ ప్లేయర్ గా ఎదగాలని తెలియజేసినారు ఈ సందర్భంగా క్రికెట్ అకాడమీ నిర్వాహకులు ఆర్కే సార్ మాట్లాడుతూ ఎస్పీ క్రికెట్ అకాడమీ గత పది సంవత్సరాలుగా సేవలందిస్తుందని ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్దు తుందని జిల్లాస్థాయి , రాష్ట్రస్థాయిలో పాల్గొని ఎన్నో అవార్డులు పొందారని తెలియజేశారు .ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సర్ రవి,రాజ్ కుమార్ ,రమేష్ రవిశంకర్ ,సురేష్, డాక్టర్ రవిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పై జరిగిన దాడిని ఖండించిన కార్మిక సంఘాల నాయకులు

*జులై 20, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్*

:శనివారం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలోకి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఛాంబర్ లోకి చొరబడి రీజినల్ మేనేజర్ విధులకు ఆటంకం కలిగిస్తూ రీజినల్ మేనేజర్ పై దౌర్జన్యం చేయడానికి ఖండిస్తున్నామని ఆర్టీసీ కార్మిక సంఘ నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్టీసీ డిస్పెన్సరీలో కొంతకాలం నుండి డిప్యూటేషన్ పై ఫార్మసిస్ట్ గా పనిచేస్తున్న కండక్టర్ రాజేష్ సంస్థ ప్రధాన కార్యాలయం బస్సు భవన్ నుంచి వచ్చిన ఆదేశానుసారం పిఓ తిరిగి కండక్టర్గా విధులు నిర్వహించమని ఆదేశించడంతో కోపోద్యోగుడై సంస్థకు సంబంధాలేని కొంతమంది వ్యక్తులను రీజినల్ మేనేజర్ పై దౌర్జన్యానికి, దాడికి ఉసిగొల్పటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా సహచర సిబ్బంది జాగ్రత్త వహించాలని అన్నారు. రీజినల్ మేనేజర్ పై జరిగిన దాడి సంఘటనను తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కె వై పాషా, సి.హెచ్. జితేందర్ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి ఎం. శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి వి. కె. స్వామి, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హెచ్. రామచందర్ తదితరులు ఖండించిన వారిలో ఉన్నారు.

## ఆగిది అధికారి పై జరిగిన దాడి పై ఆకాంక్షల వేదిక ఖండన

*జులై 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:శనివారం ఆర్టీసీ రిజినల్ మేనేజర్ పై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడటాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట చైర్మెన్ గోధుమల కుమార స్వామి ఒక ప్రకటనలో ఖండించారు. సంస్థలో పనిచేస్తున్న ఒక కండక్టర్ డిప్యూటేషన్ పై ఆర్టీసీ హనుమకొండ డిస్పెన్సరీలో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్న అతన్ని రాష్ట్ర ప్రధాన కార్యాలయం బస్సు భవన్ నుంచి అవుట్ ఆఫ్ డెసిగ్నేషన్ నుంచి తొలగించి తిరిగి కండక్టర్గా విధులు నిర్వహించాలని ఆదేశించడాన్ని జీవించుకోలేని సదరు కండక్టర్ రాజేష్ కొంతమంది ఆర్టీసీకి సంబంధంలేని వ్యక్తులను రీజినల్ మేనేజర్ పై ఉసిగొల్పి వారు దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అర్టీసీ రీజినల్ అధికారైన డి. విజయబాను తెలంగాణ రాష్ట సాధాన ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడని, అర్టీసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లొ వున్నప్పుడు అర్టీసీ కార్మికులను రాష్ట సాధన ఉద్యమంలో పాల్గొనకుండ ఆంధ్ర ప్రాంతానికి చెందిన అధికారులు స్వరాష్ట సాధాన ఉద్యమంలొ తెలంగాణ కార్మికులను, అధికారులను పాల్గొనకుండ అడ్డు తగులుతు భయభ్రాంతులకు గురి చేస్తున్న సమయంలో ఈ అధికారి డి. విజయబాను అర్టీసీ లొ మొట్ట మొదట తెలంగాణ రాష్ట సాధాన ఉద్యమంలో ఆఫీసర్స్ అసోసియేషన్ కన్వీనర్ గా ఉండి తెలంగాణ ఉద్యమం లొ పాల్గొని తెలంగాణ అధికారులకు మార్గ దర్శకం అయ్యాడని, అలాంటి ఉద్యమకారుని పై దాడి చేయడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట కమిటి తీవ్రంగా కండిస్తూ జరిగిన సంఘటన పై వెంటనే విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాం అని అన్నారు. కార్మిక సమస్యలు ఏమైనా ఉంటె సమరస్య వాతావరణంలో పరిష్కరించుకోవాలని, అంతేకానీ దాడులతో సాధించుకోవడం సరైనది కాదని, సమస్య పరిస్కారం కాకపొగా మరింత జటిలం అవుతుందని ఉద్యమకారుల అకాంక్షల వేదిక రాష్ట చైర్మన్ గోధుమల కుమార స్వామి ఒక ప్రకటనలో పై సంఘటనను ఖండిస్తున్నట్లు తెలియ చేశారు.

## కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదు

*జులై 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:మాజీమంత్రి కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని ఎద్దేవా చేశారు నాయిని రాజేందర్ రెడ్డి.శనివారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని ఆరోపించారు నాయిని రాజేందర్ రెడ్డి.తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు..






## వరంగల్ మహా నగర అభివృద్ధికి కీలక మైలు రాయి

*ప్రభాత వార్తా సుబేదారి:*



వరంగల్ మహా నగర ప్రాంత అభివృద్ధిలో మరో చారిత్రక ముందడుగు పడింది. స్పోర్ట్స్ స్కూల్ మరియు ఆధునిక సదుపాయాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారు. ఈ రోజు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలిసిన స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, పరకాల శాసన సభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారు, వర్ధన్నపేట శాసన సభ్యులు శ్రీ కే ఆర్ నాగరాజు గారు, పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు..రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ లో స్పోర్ట్స్ అకాడమీ పాఠశాల మరియు క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేలు వినతిని అందించారు. ఈ అభివృద్ధి ప్రతిపాదనను సీఎం గారికి వివరంగా విన్నవించగా గౌ॥ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి, కావాల్సిన విధి విధానాలను రూపొందించాలని కోరారు. ఎమ్మెల్యేలు ఐకమత్యం, కృషి ఫలితంగా ఈ మోలిక సదుపాయాలు మంజూరు కావడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ:మహా నగర ప్రజల కలలుగా ఉన్న క్రీడా మైదానం ఇప్పుడు నెరవేరే దశలో ఉంది. ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ ప్రాజెక్టులు యువతకు ఎంతో ఉపయోగపడతాయి. ఆటల్లో ప్రతిభను వెలికితీసే మార్గంగా మారుతాయి."

## యువత చెడు దారి పట్టొద్దు హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్

*జులై 20, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్*

:కమ్యూనిటీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్దమ్మ గడ్డ ఏరియాలో ఉన్న ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ సీఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత అలవాటు పడితే జరిగే అనర్థాల మీద అవగాహన ఉండాలని, రాత్రి వేళలో తమ పిల్లలు రోడ్లమీద అనవసరంగా తిరగకుండా వారు ఏం చేస్తున్నారు ? వారిపై పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని, అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అనేక నేరాలు కట్టడి చేయవచ్చు అని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సెక్టార్ ఎస్సై పరశురాములు, ఏఎస్ఐ రఘునారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి లేబర్ కార్డులు ఇవ్వాలి..**

**.. ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ..**



**నల్లగొండ, ప్రభాతవార్త జూలై 20 :** రాష్ట్రంలో భవన, ఇతర నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులకు లేబర్ కార్డులను వెంటనే అందించాలని ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ (ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయం) లో ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (బి ఓ సి ఐ ఎఫ్ టి యు అనుబంధం) నలగొండ పట్టణ ముఖ్యుల సమావేశం తాలూకా ఎంకన్న అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులు భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్నారని, వారికి సంక్షేమ బోర్డు ద్వారా అందించాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించకుండా అధికారులు నిరక్ష్యం చేస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాల్సిన పథకాలను కనీసం లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం కల్పించి వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరారు. సాధారణ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణాలకు 10 లక్షల వరకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మహిళా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని తెలిపారు. వారికి హెల్త్ కార్డులు, పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో ప్రభుత్వమే 150 రోజుల వరకు రోజువారి కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ..నల్గొండ పట్టణ కమిటీని ఎన్నుకు న్నారు. పట్టణ అధ్యక్షు లుగా: బుట్టి సైదులు, ఉపాధ్యక్షులుగా వల్కి శంకర్, ప్రధాన కార్య దర్శిగా తాలూకా వెంకన్న, సహాయ కార్యదర్శిగా గోలి మల్లేష్, కోశాధికారిగా మందడి శేఖర్ రెడ్డి, సభ్యులుగా తీగల ఆంజనేయులు, పోత పాక మధు, కుమార్, కొత్తపల్లి గణేష్, కత్తుల దొరబాబులను ఎన్నుకున్నారు.




## బోడగుట్ట ఘాట్ రోడ్ పై అదుపు తప్పిన లారీ..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో ఉన్న ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం వద్ద ఉన్న బోడగుట్ట ఘాట్ రోడ్డులో ఆదివారం ఉదయం ఐరన్ లోడ్ తో ఉన్న ఓ లారీ ప్రమాదానికి గురైన సంఘటన చోటు చేసుకుంది.ఐరన్ లోడ్తో చత్తీస్గఢ్ వైపు నుంచి వస్తున్న లారీ, ఎదురుగా వస్తున్న ఓ వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోడగుట్ట ఘాట్ రోడ్లో అదుపుతప్పి కిందికి దూసుకు పోయింది. ఈ ఆకస్మిక ఘటనకుఅప్రమత్తమైన డ్రైవర్, క్లీనర్ లారీ క్యాబిన్ నుండి కిందికి దూకడంతో వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘాట్ రోడ్ నుండి అదుపుతప్పి కిందికి దూసుకు వస్తున్న లారీ బండరాయిని ఢీకొనడంతో బోల్తా కొట్టకుండా అక్కడే నిలిచిపోయింది.ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పింది.

# యువతరం సాహిత్యంలో రాణించాలి

**డా. నందిని సిధారెడ్డి**




**నల్గొండ టౌన్ జులై 20, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలో ని యుటిఎఫ్ భవన్ లో తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో సాహిత్య మేళ నిర్వహించబడింది. ఉదయం 10 గంటలకు యువ కవి సమ్మేళనం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ4 జిల్లా వ్యాప్తంగా డిగ్రీ /పీజీ విద్యార్థులు (30) కవులు సభలో కవితా పఠనం చేశారు. మధ్యాహ్నం సెషన్ లో సాహిత్య సదస్సు జరిగింది. తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో కవి రచయిత తెలంగాణ సాహితి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.మహమ్మద్ హసేన రాసిన కవితా సంపుటి ఖినువ్వే ఒక సమూహం ను డా.నందిని సిధారెడ్డి ఖి డా.ఏనుగు నరసింహారెడ్డి గార్లు ఆవిష్క రించారు. అనంతరం ఈ సదస్సులో “ వర్తమాన పరిస్థితులు రచయితల స్పందన“ అనే అంశంపై వక్తగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ.. సమాజాన్ని అధ్యయనం చేయకుండా కవిత్వం రాయడం వల్ల సరైన కవిత్వం రాదని కాబట్టి యువకులు సమాజంలోని అనేక విషయాలపై దృష్టి సాధించాలని అక్షరాన్ని ఆయుధంగా మార్చుకొని సమాజాన్ని సంస్కరించడానికి తమ వంతు కర్తవ్యం నిర్వహించాలని అన్నారు.మరో అంశం “ శ్రీశ్రీ మహాప్రస్థానం పుస్తక పరిచయం “ పై కవి రచయిత మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డా.ఏనుగు .. నరసింహ రెడ్డి.. మాట్లాడుతూ.. మహాప్రస్థానం పుస్తక పరిచయంపై మాట్లాడుతూ.. మహాప్రస్థానం యువకులకు లాంగ్ మార్చ్ లాంటిదని, కుల మత ఎల్లలు దాటి శ్రామిక జన సమూహంగా భారీ ఉద్యమించినప్పుడే సమ సమాజం వస్తున్నదని అదే శ్రీ శ్రీ కళని ఆ కలని ఆశయాన్ని అక్షయకరించి జలపాతం లాంటి ధ్వనితో గేయాలు రాసి ప్రజల చేతికి ఆయుధంగా అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మట్టి కవి డా.బెల్లి యాదయ్య మాట్లాడుతూ.. ఈ సభకి ఎక్కువగా యువకులు రావడం వల్ల ఇలా ఎందుకు రాయాలి ఎలా రాయాలి ఈ వస్తువుని ఎలా తీసుకోవాలి తెలియజేస్తూ తెలియజేశారు. డా.పగడాల నాగేందర్ మాటా ్లడుతూ.. యవ్వనంలో యువకులు ప్రధమంగా రాసేది ప్రేమ కవిత్వవేనని ఆ తర్వాత అది సామాజిక విలువల వైపు తీసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.నర్రా ప్రవీణ్ రెడ్డి, బాల సాహితీవేత్త పుప్పాల కృష్ణమూర్తి, పేరుమాళ్ల ఆనంద్, ఏభూషి నరసింహ, బైరెడ్డి కృష్ణా రెడ్డి, యోగా గురువు మాదగాని శంకరయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, యన్. బీమార్జున్ రెడ్డి ,సృజన సాహితి ప్రధాన కార్యదర్శి డా.సాగర్ల సత్తయ్య,తెలంగాణ సాహితి జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు గోపి కృష్ణ, కార్యదర్శులు పుప్పాల మట్టయ్య, బండారు శంకర్, టి. ఉప్పలయ్య, పగిడిపాటి నరసింహ, గేర నరసింహ,ఆందోజు నాగభూషణం, దాసరి ప్రభాకర్, దాసరి శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం యువకవులను ముఖ్య అతిథులు జ్ఞాపిక, మహాప్రస్థానం పుస్తకాన్ని బహుకరించి సత్క రించారు. అనంతరం సాహితి సదస్సులో ప్రముఖ సామాజిక సేవకులు డా. అదంకి కృష్ణమాచార్యులు గార్లను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. యువ కవి సమ్మేళనంలో కవితా పఠనం సందర్భంగా ఉత్తమ కవితలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ నగదు బహుమతులను అందజేసి సత్కరించారు.

## కేజీబీవీ లో స్పాట్ అడ్మిషన్లు

**ప్రత్యేక అధికారి అరు**

**ప్రభాతవార్త ఏటూరు నాగారం జులై 20 :** ఏటూర్ నాగారం కేజీబీవీలో స్పెషల్ అడ్మిషన్లు జరుగుతున్నాయని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మడే అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసీలో 34 సీట్లు, బైపీసీలో 15 సీట్లు ఆరవ తరగతిలో పది సీట్లు ఉన్నాయని ఆమె తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా కేజీబీవీకి వచ్చి అడ్మిషన్ పొందవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

## అందరి జ్ఞాపకాల్లో గౌని అంజయ సేవలు

**కల్లుగీత కార్మికునిగా పేరు కీర్తు లు,**

**సి పి ఎం పార్టీ తరపున సమ స్యలపై పోరాడె,**

**కాంగ్రేసు పార్టికి చేదోడు, వాదో డుగా సేవలందించె,**



**మేడారం ప్రభాతవార్త జూలై 20** మండలకేంద్రంలోని తాడ్వాయికి చెందిన గౌని అంజయ్య అందరిజ్ఞాపాకాల్లో నిలిచాడు. ఆయన అనారోగ్యంతో మృతిచెందడం బాధకరమని సి పి ఎం రాష్టనేత సూడ కృష్ణారెడ్డి అన్నారు. అంజయ్య దశదిన కర్మను ఆదివారం నిర్వహ్చారు. ఈకార్యక్రమానికి సి పి ఎం పార్టీ మండల కమీటి నుంచి రాష్టకమిటి దాక నేతలు హజరై అంజయ్యకు నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతికలుగాలని, సూచించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. సమస్య లపై పోరాలకు సిద్దమయ్యేదని, అధికారులను నిలదీసి పేదొళ్ల పక్షాన ఉండేదన్నారు. ఆరోజుల్లో గౌని అంజయ్య సేవలు ఎనలేనివన్నారు. కల్లుగీతకార్మిక సంఘం జిల్లాకమిటి నాయకులు పులినర్స య్య, ముంజాల బిక్షపతి గౌడు, గుండెబోయిన రవీగౌడా హజరై మాట్లాడుతు కల్లుగీపకార్మికునిగా అందించిన సేవలు ఆరోజుల్లో ఎంతో గొప్పవన్నారు. అంజయ్య మృతిచెందడం కల్లుగీత సంఘానికి లోటనికొనియాడారు. ఈకార్యక్రమంలో కల్లుగీతకార్మికులు, సి పి ఎం నాయకులు తుమ్మ వెంకటరెడ్డి, దుగ్గిచిరంజీవి, దాసరికృష్ణ, పస్రాకుచెందిన నాయకులు, హజరయ్యరు.

## ఆశాడంలో ప్రకృతి వైద్యం గా గోరింటాకు

*హుజూర్‌నగర్ రూరల్, జూలై 20, ప్రభాతవార్త*

మహిళలకు ప్రకృతి వైద్యంలా గోరింటాకు పనిచేస్తుందని హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో మహిళలు ఆషాడ మాసం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు గోరింటాకు ప్రాముఖ్యత ను వివరించారు. అనాది కాలం నుండి మన సంస్కృతిలో గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయం గా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మహిళలు మంత్రి ప్రగడ లక్ష్మమ్మ, సురభి మంగమ్మ, యరగాని లక్ష్మి,యరగాని వెంకమ్మ, బాలబోయిన నాగమణి, మాడుగుల పద్మ, యరగాని రమణ, మాడుగుల నాగలక్ష్మి, యరగాని ఉషా, మాడుగుల పద్మ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపు కుల సంఘం అధ్యక్షుడిగా అశోక్



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో ఆదివారం మున్నూరుకాపు కులస్తులు 80 మందితో కలసి సన్నాక సమావేశం ఏర్పాటు చేసి కుల సంఘం ఎన్నికలు నిర్వహించగా ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా కామ అశోక్, ఉపాధ్యక్షుడిగా ఉప్పునుతుల మహేందర్, ప్రధాన కార్యదర్శులుగా చెవుల తిరుమల్, ఆగే కరుణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కామ అశోక్ మాట్లాడుతూ.. ఏకగ్రీవంగా నియమించినందుకు మున్నూరు కాపు సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ.. నాపై ఇంత పెద్ద బాధ్యతను అప్పగించి నందుకు సంఘం అభివృద్ధికి దోహదపడుతూ, కష్టా నష్టాల్లో పాలు పంచుకుంటానని, బీసీల హక్కుల కోసం బీసీల రాజ్యాధికార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామ వెంకన్న, కామ కృష్ణమూర్తి, ఏడ్ల మురళి, గోలి సంజీవ, సముద్రల సమయ్య, చెవుల సదానందం, ఉప్పునుతుల సత్తయ్య, కామ రవి, ఆగే తిరుపతి, ఆగే విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

*చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :*

గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సీపీఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివారం చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్య క్రమానికి హాజరైన ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా కాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలలో పారదర్శకత ఉండాలన్నారు. అర్హులైన పేద ప్రజలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, దరఖాస్తు చేసుకున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు ఇంకా పింఛన్లు మంజూరు కాలేదని వీరిపై ప్రత్యేక దృష్టి సారించి మంజూరు చేయించాలని కోరారు. గుండ్రాంపల్లి నుంచి వెల్లంకికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమై, కంకర పైకి తేలిపోయిందని, దీని వల్ల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కాలేశ్వరం కాలువపై నిర్మించిన కల్వర్టు వద్ద రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో



కోల్పోయిన డ్రైనేజీని నిర్మించి, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా శాశ్వత పరిష్కారం చూపా లన్నారు. వెంటనే ఆయా పనులను ప్రారం భించి పూర్తిచేసేలా అధికారులను ఆదే శించాలని విన్న వించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గ్రామశాఖ సహాయ కార్యదర్శి సీమ అంజయ్య, నాయకులు పానుగుళ్ల శివ, జిల్లా లింగస్వామి, బూస సాయికృష్ణ, బొడిగె లింగస్వామి, గోపగోని శేఖర్, సీమ వెంకటేశం, బుస్సు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్జీమండీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల

*చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :*



తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన బోనాల మహోత్సవాలు నగరంలో ఘనంగా కొనసాగు తున్నాయి. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం సబ్జీమండీ ప్రాంతంలోని ప్రసిద్ధ మహంకాళి అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకుల నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సు లతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని కోరు కుంటున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం దేవతలను ప్రార్థించడం మన సంప్రదాయాల్లో భాగమని, ముఖ్యంగా తెలంగాణ ప్రజల జీవితాల్లో



బోనాల ఉత్సవాలు విశిష్టతను కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, తాళ్లవెల్లంల మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, జులై 20, ప్రభాతవార్త :** గతంలో పేదలకు ఇళ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు కూడా తమ సర్కారే ఇస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, గుండ్రాంపల్లి, వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో ఆదివారం లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా ఆ పార్టీ ఇవ్వలేదని, ఎంతోమంది ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. విడతల వారీగా ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇస్తామన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు గృహాలను నిర్మించుకోవాలని, సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. ప్రజాపాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లకే ఉచిత గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల అకౌంట్లలో జమ చేసి ప్రజాప్రభుత్వం చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించిందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే, మరింత అభివృద్ధి సాధిస్తామని తెలిపారు.



ఈకార్యక్రమాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జయలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, కంచర్ల వెంకట్ రెడ్డి, పోకల దేవదాసు, జనగాం రవీందర్ గౌడ్, బట్టు అయిలేష్, నమ్ముల విజయ్ కుమార్, బోయపల్లి వెంకన్న, నీలకంఠం లింగస్వామి, మేడి కృష్ణయ్య, సుర్కంటి వెంకట్ రెడ్డి, రేగులగడ్డ నర్సింహ, బొంతల అంజిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, అద్దెల లింగారెడ్డి, ఆవుల సుందర్, పాలకూరి వెంకన్న, వలిగొండ సత్యనారాయణ, దుబ్బ కుమారస్వామి, బండ గిరిజ అంజయ్య, అంతటి నర్సింహ గౌడ్, బత్తుల మల్లేష్, చెరుకు స్వామి, పంతంగి రంగారావు, ఆవుల రమేష్, రుద్రారపు శ్రీను, చీమల వీరేశం, ఎదుళ్ల అజిత్ రెడ్డి, దోర్నాల రామచంద్రం, గోలి గణేష్, బత్తుల శారద, వలిగొండ సోమయ్య, బాజ నర్సింహ, మామిడి నగేష్, గోపగోని నర్సింహ, బుస్సు శ్రీను, బుస్సు మధుసూదన్, దేశపాక మధు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ దాతలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 20*




కేతేపల్లి మండలం కొర్లపహాడు గ్రామం నీరు పేద కుటుంబానికి చెందిన ఎడ్ల సైదులు కి పెళ్లి అయ్యి 4 సం.కూతురు ఉంది సెంట్ భూమి లేదు, ఉండటానికి చిన్నపాటి రేకుల ఇంట్లో జీవనం సాగిస్తున్న క్రమంలో లివర్ సంబంధించిత వ్యాధితో బాధపడుతూ, కిడ్నీలు కూడా పాడు అయి పోయిన సైదులు నీ నల్గొండ లోని నవ్య హాస్పిటల్ లో వైద్యం చికిత్స అందిస్తున్నారు ప్రస్తుతం వెంటిలేటర్ మీద ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు ఉన్న ఇల్లు కూడా అమ్మి ట్రీట్మెంట్ అందిస్తున్నారు ఆపన్నహస్తం కోసం మన ప్రాణ దాతలు ఫౌండేషన్ నీ సంప్రదించగా మానవతా దృక్పథంతో స్పందించి పదివేల రూపాయలు రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ,ఈ కార్యక్రమంలో ప్రాణ దాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్, కొర్లపహాడ్ సర్పంచ్ ఎడ్ల రమేష్,ఎంపీటీసీ ఎడ్ల ప్రవీణ్,లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి....!!

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 20*

ఈ రోజు కేతేపల్లి గ్రామంలో ప్రస్తుతం వానాకాలం సాగుచేస్తున్న పత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి శ్రీ పురుషోత్తం పరిశీలించటం జరిగింది. ప్రస్తుతం పత్తి పంట విత్తనాలు వేసి 4560 రోజుల దశలో ఉంది, బెట్ట పరిస్థితిని అధికమించుటకు ప్రత్తి పంట పెరుగుదలకి 19:19:19 లేదా 13:0:45 లాంటి పోషకాలను లీటర్ నీటికి 10గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి ప్రస్తుత వర్షాలను ఉపయోగించుకొని ఎకరాకు 25యూరియా మరియు 20పోటాష్ ఎరువులను వేయాలి, అదేవిధంగా రైతు సోదరులు ప్రత్తి విత్తిన 20,40,60,80 రోజులలో 25 కిలోల యూరియా, 10 కిలోల పోటాష్ కలిపి నాలుగు సార్లు వేయాలి, అదేవిధంగా ప్రత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు ఏసీట్ఫ్ 1.5గ్రా లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లేదా ఏసీటమీప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథ గ్జామ్ 0.2 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2.0 మి.లీ. లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేయాలి,ఈ క్షేత్ర పర్యటనలో ఏవో పురుషోత్తం, రైతులు మున్నా సౌడయ్య, సందీప్, కాసాని చంద్రయ్య,శివ,సైదులు పాల్గొన్నారు.

# గీత కార్మికునికి తీవ్ర గాయాలు

*చండూరు రూరల్,20జూలై,ప్రభాతవార్త:*

చండూరు మండలంలోని దుబ్బగూడెం(ఉడతలపల్లి) గ్రామానికి చెందిన గీత కార్మికుడు చిలుముల కృష్ణయ్య తండ్రి కొండయ్య ఆదివారం వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా,ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రగాయాలు అయ్యాయి.సమాచారం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు అతనిని చికిత్సనిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# టేకుమట్ల బంగారు మైసమ్మ తల్లి దేవాలయానికి వడి బియ్యం కార్యక్రమం

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 20*

ఓం నమశ్శివాయ శ్రీ మాత్రే నమః సహస్రదుర్గ మన అమ్మ మనసారే మనసారా ధర్మో రక్షిత రక్షితః వనిత శక్తి ఈరోజు ఉదయం అలువాల సాంబయ్య ధనమ్మ వారి ఇంటి నుండి ఒడిబియ్యం టేకుమట్ల బంగారు మైసమ్మ తల్లి దేవాలయం కి వడి బియ్యం తీసుకువెళ్లడం జరిగింది. చీర సారే ఒడి బియ్యం పసుపు కుంకుమ అమ్మవారికి సమర్పించడం జరిగింది ముఖ్యఅతిథిగా కనుక దుర్గ గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ. అధ్యక్షురాలు రావిరాల కవిత, కార్యదర్శి చల్లరామ, కోశాధికారి మూడుదుడ్ల వెంకటలక్ష్మి, మిరియాల రజిత, సూదిని విజయ, బోనాల లక్ష్మి, ఎర్ర ఝాన్సీ, బొబ్బిలి సరిత, కొండ సుజాత, మిరియాల ప్రభ, కరంకోటి రమ, సూదిని మాలతి, కొండ పద్మ ,పొనుగోటి లక్ష్మి ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు తదుపరి తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

# విద్యా సంస్థలబంద్‌ను జయప్రదం చేయండి

-విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

నర్సంపేట, జూలై 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్‌డీఎస్) వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అన్నారు. ఆదివారం పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా కనీస మౌళిక సదుపాయాలు కరువయ్యాయని సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లు కొట్టుమిట్లాడుతున్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలా వరకు హాస్టల్ భవనాలు పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన



భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పూచిలుకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈవో, డీఈవో, పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులందివ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలను కట్టుబడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజు చేయాలని, ప్రైవేటు విద్యా సంస్థలలో షూ, టై, బెల్ట్ పాఠ్యపుస్తకాల దందాపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జులై 23 నాడు జరిగే విద్యా సంస్థల బందును జయప్రదం చేయావలసిందిగా తల్లిదండ్రులు, కావులు, కళాకారులు, విద్యార్థులు జయప్రదం చేయాలన్నారు. ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కమిటీ సభ్యులు కల్లపెల్లి రాకేష్, వంశీ, సాగర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌ల కమిటి నియామకం

నర్సంపేట, జూలై 20, ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల నూతన కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గంటా సంజీవ్‌రెడ్డి, అధ్యక్షులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌నాయక్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్‌రెడ్డి, కార్యదర్శిగా కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా



నల్ల అండలు శ్రీరామ్ నియమితులయ్యారు. అనంతరం నూతన కమిటీ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని క్యాంపు ఆఫీసులు మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ జూలకంటి లావణ్య, శిరీష్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాంకాల శ్రీను మరణం పార్టీకి తీరని లోటు

నర్సంపేట, జూలై 20, ప్రభాతవార్త

సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మాంకాల శ్రీను అలకాల మరణం పార్టీకి తీరని లోటు మాంకాల శ్రీను అమరత్వం వృదా కాదని సిపిఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య అన్నారు. అనంతరం శ్రీను ఆశయాలను ముందుకు తీసుకెళదామని భౌతిక గాయానికి పార్టీ జెండాను కప్పి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యల కోసం పరితపించిన నాయకుడు అని గ్రామపంచాయతీలో వార్డు సభ్యునిగా పార్టీలో శాఖ గ్రామ కార్యదర్శిగా అనేక బాధ్యతలను గ్రామంలో నిర్వహించారు. ప్రజా సమస్యలు



పోడు భూములను గ్రామంలో ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను ప్రభుత్వ విధానాల ఇబ్బందులు పెడుతుంటే ఆసమస్యలపై గ్రామంలోని ప్రజలందరినీ కూడగొట్టి ప్రజా సమస్యలు పెట్టి ఎన్నో పోరాటాలను నిర్వహించాలని అలాంటి నాయకుడు ప్రజల మధ్య లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, మంజుల సాయిలు, హనుమకొండ శ్రీధర్, అనంతగిరి రవి, కడియాల మనోహర్, మలహల్రావు, శ్రీనివాసరెడ్డి, గడ్డమీది బాలకృష్ణ, బుడిగ సమ్మయ్య, లింగయ్య, గ్రామ ముఖ్య నాయకులు, ఎస్‌కే. అన్వర్, పెండ్యాల సారయ్య, బస్కె మొగిళి, కొనె మల్లారెడ్డి, నీరటి బాలకుమార్, ఇండ్ల కొమ్మాలు, నజూర్, రహీం, బాష సంజీవ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, జూలై 20, ప్రభాతవార్త

గ్రామాల్లో దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోకి గుర్తు తెలియని వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎన్నికల్లో ఓటర్లు



ప్రలోభాలకు లొంగవద్దన్నారు. ఆధార్‌కార్డులను ఎవరికి ఇవ్వవద్దు, ఓటీపీలు చెప్పవద్ద న్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కుమార స్వామి, మురళి, వేణుకుమార్, అశోక్, మాను పాటి రవీందర్, పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

### వాసవి కన్యకపరమేశ్వరికి ప్రత్యేక పూజలు

నర్సంపేట, జూలై 20, ప్రభాతవార్త



ఆశాడం మాసం పురస్కరించుకొని పట్టణంలోని శ్రీవాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి శాకంబరి అలంకరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అంచురు కృష్ణమూర్తి, నాగమల్లి కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, శింగిరికొండ మాధవశంకర్, పబ్బ రమేష్, వంగేటి గోవర్ధన్, వేముల రాజు, బ్రాహ్మణపల్లి సుమన్, గరెపల్లి శ్రీనివాస్, మాదారపు చంద్రశేఖర్, ఇరుకుల వీరలింగం, కృష్ణమూర్తి, చక్కిలం కృష్ణమూర్తి, అనంతల రామ నారాయణ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి పలువురి సన్మానం

చెన్నారావుపేట, జూలై 20, ప్రభాతవార్త



చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు సిద్దెన రమేష్‌ను ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆదివారం సన్మానించారు. ఈ మేరకు జల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అసిఫ్, ఇండ్ల సునిల్ ఆధ్వర్యంలో అధ్యక్షున్ని కలిసి బోకే అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలు విషయాలపైన వారు అధ్యక్షునితో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, కందిక ప్రవీణ్, మెండె విజేందర్, పిల్లల వీరన్న, అంబాల రంజిత్‌కుమార్, నాసం నవీన్, పొలిశెట్టి సతీష్, సముద్రాల బిక్షం తదితరులు ఉన్నారు. అలాగే నూతన అధ్యక్షున్ని మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలతో సన్మానించారు.

### మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి

చెన్నారావుపేట, జూలై 20, ప్రభాతవార్త

మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం బాధ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు ఇండ్ల సునిల్ ఆధ్వర్యంలో ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు భవన నిర్మాణం సంఘం అభివృద్ధి వంటి పలు విషయాలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. కాగా ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరి అయ్యేలా చూస్తానని హామి ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మేటి సుభాష్, ప్రధాన కార్యదర్శి మెండె విజేందర్, కోశాధికారి కస్తూరి వీరన్న, క్యాషియర్ పిల్లల వీరన్న, సభ్యులు ఇండ్ల రవి, ఇండ్ల సుధీర్, కొలిశెట్టి సతీష్, మెండె స్వామి, సుధాకర్, బిక్షపతి, జంపయ్య, సాంబయ్య, సురేష్, దామోదర్ తదితరులు ఉన్నారు.



# అనతిలోనే పథనం ప్రారంభం

## -మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

*సంగెం, జులై 20, ప్రభాతవార్త*

అనతిలోనే పతనం ప్రారంభమైనదని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. త్వరలోనే జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని సంగెం, గీసుగొండ మండలాల్లోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం రోజున ఊకల్ క్రాస్‌రెడ్డులోని ఎస్ఎస్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ధర్మారెడ్డి మాట్లాడుతూ ఆదిలోనే హంసపాదం అన్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో అసాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన మొగ్గ తొడుగక ముందే



కట్టలేక విదేశాలకు చదువులకు వెళ్లలేకపోతున్నారని ఆయన అన్నారు. ఇవేకాక మరిన్ని హామీలు ఇవ్వని సంక్షేమ పథకాలు కేసిఆర్ అమలు చేసి నిరుపేదలకు ఆదుకున్నాడని ఆయన తెలిపారు. నాటి పదేండ్ల కేసిఆర్ పాలనకు నేటి రేవంత్‌రెడ్డి 18 నెలల పాలనను చూసి రాష్ట్ర ప్రజలు



తొడిమ రాలిపోయినట్లుగా 18 నెలలకే రేవంత్‌రెడ్డి పాలన పథనానికి శకుని దశ ప్రారంభమైందని ఆయన ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు పాలనలో ఎలాంటి హామీలు ఇవ్వని నిర్ధిష్టమైన సంక్షేమ పథకాలను అమలు చేసి తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారని నాడు కేసిఆర్ రైతు బందు రైతులకు పెట్టుబడి సమయానికి అందించారని కళ్యాణలక్ష్మి షాదీముబారక్ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విదేశాల్లోకి చదువుకు వెళ్లే బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు 20లక్షల ఫీజు కట్టిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని ఆనాడు విద్యార్థుల తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూశామని ఈనాడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక పేద విద్యార్థులు విదేశాల్లో చదువుకొనుటకు ఫీజులు

అసహ్యించుకుంటున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రచర సభల్లో 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేసే దమ్ములేకనే కేసిఆర్‌పై అక్కసుతోనే నోరు పారేసుకుంటున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎన్నికలు నిర్వహించడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. పెన్షన్ దారులకు నాలుగు వేలకు పెంపు, ఆడబిడ్డలకు స్కూటీలు మహిళలకు 2500 ఇచ్చిన హామీలన్ని వడ్ల ధాన్యంలో తాలు తూర్పార పట్టినట్లుగా గాలికి కొట్టుకుపోయాయని రేవంత్ పాలనపై అటు చలోక్తులు ఇటు ఘాటైన విమర్శలు చేస్తూ ఆయన బిఆర్ఎస్ కార్యకర్తల్లో



ఉత్తేజాన్ని నింపారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత పాలనను బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందనే సందేషాన్ని ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త గెలుపును ఒక సవాళుగా తీసుకొని కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి తీరాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో ఆయనతో పాల్గొన్న ముఖ్య నాయకులు వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరావు సంగెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, గీసుగొండ మండల మాజీ జడ్పిటిసి పోలీసు ధర్మారావు, సంగెం మండల మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు, చొల్లేడి వీరాచారి, దొనికెన మల్లయ్యగౌడ్, కక్కెర్ల సదానందంగౌడ్, వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య, జిల్లా నాయకులు పులుగూరు సాగర్‌రెడ్డి, ముత్త రాజయ్య, గోలి రాజయ్య, నాయకులు రంగరాజు నర్సింహస్వామి, రంగరాజు శ్యామ్‌సుందర్, సొసైటి చైర్మన్ వేల్పుల కుమారస్వామి, కాపులకనపర్తి సొసైటి డైరెక్టర్ బానోతు కిషన్‌నాయక్, ఆయా గ్రామాల నాయకులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, సంగెం మండల బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు పురుషోత్తమరెడ్డి, ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ బెనిఫిట్స్ తక్షణమే అందచేయాలి

**ప్రమాణస్వీకారం చేస్తున్న పెన్షనర్స్**

**నూతన కార్యవర్గం**

**లబ్దిదారులకు నగదు రహిత**

**చికిత్స అందించాలి**

**ప్రభుత్వం నూతన పిఆర్సి**

**వెంటనే ప్రకటించాలి**

*వరంగల్ క్రైం 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ బెనిఫిట్స్ తక్షణమే మంజూరు చేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ వర్ధన్నపేట శివనగర్ మండల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాంబారి సదానందం అన్నారు. ఆదివారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ వర్ధన్నపేట శివనగర్ యూనిట్ సమావేశం సాంబారి సదానందం అధ్యక్షతన 34వ డివిజన్ వందన హైస్కూల్లో నిర్వహించారు..ఈ



సమావేశంలో ముఖ్య అతిధులుగా జిల్లా ప్రధానకార్యదర్శి నిమ్మకాయల సదానందం జిల్లాబాధ్యులు గునిగంటి సాంబయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో పెన్షనర్స్ కు సంబంధించిన సమస్యలు ముఖ్యంగా నగదు రహిత చికిత్స విధానం, జూలై 2023 నుండి పిఆర్సి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ డి ఏ లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ అందకపోవడం వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారని వారి ఆవేదన అర్థం చేసుకొని తక్షణమే బెనిఫిట్స్ అందజేయాలని కోరారు. అనంతరం శివనగర్ మండల పెన్షనర్స్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 202528 సంవత్సరాలకు క్రింది కార్యవర్గం ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులు కోదురుపాక జయసేన అధ్యక్షులు మచ్చ యాకయ్య,ఉపాధ్యక్షులు పెద్దురి పెద్దయ్య, బత్తుల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి సాంబారి సదానందం ఆర్థిక కార్యదర్శి వేసాల జగతయ్యకార్యదర్శులు సాయిని కుమారస్వామిబేర శంకర్,అంబటి నర్సయ్య ,జె.పస్మలహాదార్లువడిచెర్ల సోమదాసు గుండు కామేశ్వర్ రావు ఎన్నికైనారు ఎన్నికల అధికారిగా మాదర్ సాహెబ్ వ్యవహరించారు. సుమారు 55 మంది ప్రభుత్వ పెన్షనర్స్ బ్లూచిప్ ప్రతినిధి పాషా పాల్గొన్నారు.




## అనారోగ్య బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, జులై 20, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం రెడ్లవాడ తండాకి చెందిన మామాజీ అనారోగ్యంతో బాదపడుతుండగా మామోజీ ఇంటికి వెళ్లి పరామర్శించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస, లావుడ్య తిరుమల్, మండల ఉపాధ్యక్షుడు గరికపాటి హన్మంతరావు, మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల హరిపాల్‌రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, బొమ్మెరబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల నాయకులు చల్ల పాపిరెడ్డి, మేరుగు విజయ్, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎండి. అన్వర్, అఫ్జల్, ఈదునూరి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ పట్టణ ఉధ్యక్షులు ముద్ర బోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ తోటలను సాగు చేస్తే అధిక దిగుబడులు

### -ఎమ్మెల్యే దొంది మాధవరెడ్డి

*దుగ్గొండి, జులై 20, ప్రభాతవార్త*

రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో సూరం దామోదర్‌రెడ్డి, సూరం ప్రభాకర్‌రెడ్డి రైతుల భూముల్లో ఆయిల్‌ఫామ్ మొక్కలను ఆదివారం నాటి నీరు పోషారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ తోటలో రైతులు అధికంగా నాటాలన్నారు. ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించాలన్నారు. ఆయిల్ ఫామ్ తోటలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. రైతులు పంటల మార్పిడి చేపట్టాలని, నానో యూరియా వాడాలన్నారు. ఈ ఆయిల్ ఫామ్ తోటలకు భూములు అనుకూలంగా ఉంటాయన్నారు. రైతులకు ఒక్క ఎకరానికి ఒక లక్ష యాభై వేల రూపాయల వరకు ఆదాయం వస్తుందన్నారు. ప్రతి రైతు ఆయిల్ ఫామ్ తోటల విస్తీర్ణాన్ని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి శ్రీనివాస్, సతీష్‌నారాయణ, డివిజన్ హార్టికల్చర్ అధికారి పల్లకొండ జ్యోతి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, సుక్క రమేష్, ఎర్రల్ల బాబు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, కుమార్, ఏఈవో విజయ్‌కుమార్, రవివర్మ, కూరతోట సురేష్, తిరుపతి, సంపత్‌రావు, యుగేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయమార్కెట్ చైర్మన్‌ల ఫోరం కమిటీ

**- అధ్యక్షులుగా చందుపట్ల రాజిరెడ్డి**

**- ప్రధాన కార్యదర్శిగా శివరాజ్‌యాదవ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం నూతన కమిటీని ఆదివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నియమించారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవ్‌రెడ్డి, అధ్యక్షులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,



ఉపాధ్యక్షులుగా ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌నాయక్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్‌రెడ్డి, కార్యదర్శిగా కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండలు శ్రీరామ్ నియమితులయ్యారు. అనంతరం నూతన కమిటీ గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలకంటి లావణ్య శిరీష్ రెడ్డి, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి , చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, యూత్ కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 320ఎఫ్ జిల్లాగవర్నర్ దంపతులకు ఘనసత్కారం

*జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :*

జిల్లా డైనమిక్ లయన్ లీడర్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, జిల్లా ఫస్ట్ లయన్ లేడీ డా.రాజేశ్వరి దంపతులు ఓర్లాండో (యుఎస్ఎ)లో జిల్లా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం విజయవంతంగా పూర్తి చేసుకుని భారతదేశానికి తిరిగి విచ్చేసారు. ఈసందర్భంగా ఆదివారం లయన్స్ మిత్రులందరు కలిసి గవర్నర్ దంపతులకు జనగామ జిల్లా ముఖద్వారంలో వారికి ఘనంగా స్వాగతంపలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జనగామలోని విజయ ఫంక్షన్‌హాల్ వద్ద వారికి ఘనంగా స్వాగతం పలికి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్లు రామిని శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మొదటి ఉప జిల్లా గవర్నర్ లయన్ ఎన్. సుధాకర్ రెడ్డి, రెండవ గవర్నర్ పి.హరికిషన్ రెడ్డి, కృష్ణజీవన్ బజాజ్, కుర్రెముల యాదగిరి, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ రెనుకుంటా ప్రకాశం, జిల్లా క్యాబినెట్ కోశాధికారి చల్ల రఘునాథ్ రెడ్డి, జీ. ప్రమోద్, కే. రాజశేఖర్ రెడ్డి, శ్రీ భాష్యం రఘు, కూతటి ఉప్పలయ్య, కాసం సుకుమార్,



బైరు వెంకటేశ్వర్లు, బి.బాలభరద్వాజ్ చందుపట్ల రవీందర్ రెడ్డి, కన్నా శ్రీనివాస్, కె.సతీష్, వై. సంజీవ రెడ్డి, ఏ.భిక్షపతి, ఎన్. రవీందర్, బిజ్జాల నవీన్, రవి నాయక్ తదితరులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పెంబర్తిలో హరితహారం

*జనగామ రూరల్, జూలై 20 ప్రభాతవార్త :*

జనగామ లయన్స్‌క్లబ్ ఆబాద్ ఆధ్వర్యంలో జనగామ మండలం పెంబర్తి గ్రామంలో ఆదివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈసందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.చంద్రశేఖర్ ఆర్య విదేశీ పర్యటన ముగించుకుని వరంగల్ వెళ్లుతున్న సందర్భంగా జనగామ లయన్స్‌క్లబ్ ఆబాద్



ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా లయన్స్ జిల్లా గవర్నర్ డా.చంద్రశేఖర్ ఆర్య మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో భాగంగా జనగామ ఆర్‌సీ రామిని శ్రీనివాస్, జనగామ క్లబ్ ఆర్‌సీ ఇఆర్ శ్రీనివాస్ రెండు ట్రైసైకిళ్లు ఇవ్వాడానికి ముందుకు వచ్చారన్నారు. ఈ రెండు ట్రై సైకిళ్లను ఆగస్టు 2న జరిగే జిల్లా ఇన్నాలేషన్ కార్యక్రమంలో వితరణ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ క్లబ్ బోర్డు సభ్యులందరు జనగామలోని రెండు రీజన్‌లోని అన్ని క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బడుగు బలహీన వర్గాలకు అండ కాంగ్రెస్

*నర్మెట, జూలై 20 ప్రభాతవార్త :*

బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ జెండా ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని రాష్ట్ర నాయకులు నాగపూర్ కిరణ్ కుమార్ అన్నారు. నర్మెట మండలకేంద్రంలోని వైఎస్ఆర్ గార్డెన్స్ లో ఆదివారం నర్మెట, తరిగొప్పుల, మద్దూర్, ధూళిమిట్ట, బచ్చన్నపేట మండలాల లబ్ధిదారులు 16మందికి రూ.ఏడు లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాదిన్నర పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధికి నోచుకుందని, గత పాలకులు చేసిన అప్పులను రేవంత్‌గాడిలో పెడుతున్నారని అన్నారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడా అందించాలన్నారు. సీఎం సహాయనిధి పేదలపాలిటీ వరమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతి



నిధులు జిల్లా మండల నాయకులు ప్రజ్ఞాపురం శ్రీధర్, మహేందర్ రెడ్డి, వెంకట్, జయ మల్లేష్, గుజ్జుల మధు, రమణారెడ్డి, చెవుల పరశురాములు, బూస అంజయ్య, కాల్వ అశోక్, రామకృష్ణ, రాజకుమార్, గొట్టే రాజశేఖర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో బీసీలకు పెద్దపీట

*నర్మెట, జూలై 20 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీలకు పెద్దపీట వేశారని, అదేవిధంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రంజకంగా సాగుతున్న రేవంత్‌పాలనలో బడుబాలహీన వర్గాల అభివృద్ధితోపాటు రాష్ట్రం



ముందడుగు వేస్తోందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, ప్రజ్ఞాపురం శ్రీధర్, ఏసర్ల అంజయ్య, అంజయ్య కుకట్ల చంద్రమోళి, గొట్టే రాజశేఖర్, కాల్వ అశోక్, రాములు, బత్తుల కర్ణాకర్, తిరుపతి, చెవుల పరుశురాములు, నరేష్, నునావత్ రాజకుమార్, మూల కరుణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## అధ్వాన్నంగా బతుకమ్మకుంట మెయిన్‌రోడ్డులోని డ్రైనేజ్

**- ప్లాస్టిక్ వ్యర్థాలతో పేరుకపోయి దుర్వాసన**



*జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంట మెయిన్‌రోడ్డుపక్కన గల రెండవ వార్డులోని డ్రైనేజీ మొత్తంకూడా ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు తెలిపారు. డ్రైనేజీ లోని మురికి నీరు ఇండ్లలోకి వస్తున్నాయని, అధికారులు, మున్సిపల్‌స ఇబ్బంది పట్టించుకొని డ్రైనేజీ వ్యర్థాలను తొలగించాలని వార్డు ప్రజలు కోరారు. ఈసందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ వ్యర్థాలతో నిండిన డ్రైనేజీ పట్ల ప్రజలతో మాట్లాడి నిరసన తెలియజేశారు. ఈవిషయమై జనగామ మున్సిపల్ కమిషనర్ వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పండుగ నరేష్, సల్ల మహేష్, లకన్ సింగ్, బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :*

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జనగామ ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.రాహత్ ఖానం ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జనగామ ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) వారు ఉన్నత విద్యాశాఖ ఆదేశానుసారం 2025-26 విద్యాసంవత్సరానికి అతిథి అధ్యాపకుల పోస్టులభర్తీకి దరఖాస్తులు కోరారు. ఈసందర్భంగా కామర్స్-1, కంప్యూటర్‌సైన్స్ అండ్ అప్లికేషన్స్-2, ఇంగ్లీష్-2, హిస్టరీ-1, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1, పొలిటికల్‌సైన్స్-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత పీజీ కోర్సులలో 55శాతం మార్కులతో పాసై ఉండాలని, (ఎస్సీ,ఎస్టీ లకు 50 శాతం సరిపోతుంది) పీహెచ్‌డీ, నెట్,సెట్ ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు పై పోస్టులకు ఈనెల 24వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 25 తేదీ ఉదయం11:00గం.లకు కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

*జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :*



ఈనెల 21(సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒకప్రకటనలో తెలియచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం బోనాల పండుగ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు, ఈవిషయాన్ని ప్రజలు గమనించి కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని తెలిపారు.

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

*చండూరు రూరల్,20జూలై,ప్రభాతవార్త:*

చండూరు మండలంలోని దుబ్బగూడెం(ఉడతలపల్లి) గ్రామానికి చెందిన గీత కార్మికుడు చిలుముల కృష్ణయ్య ఆదివారం వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా,ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రగాయాలు అయ్యాయి.సమాచారం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు అతనిని చికిత్సనిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మీతో మీరే పోటీ పడాలి



**సమాజంలో ఉన్నత స్థాయికి చేరేందుకు ఎన్నో అవకాశాలు**

**ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుంది.. దానిని మీరే గుర్తించాలి-**

**జిల్లా అటవి అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**

**తలసేమియా చిన్నారులకు నోట్ బుక్స్, మందులు, బ్యాగులు పంపిణీ**

**అర్బన్ అటవి పార్క్‌లో చిన్నారులతో కలిసి మొక్కలు నాటిన డీ. ఎఫ్. ఓ**

ఖమ్మం, విద్యా విభాగం జూలై 20, ప్రభాతవార్త:

సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పక్కవారితో పోటీ పడకూడదని మీకు మీరే పోటీ పడాలని.. మీలో ఉన్న ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా సాధన చేయాలని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల అటవీ పార్కులో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నోట్ పుస్తకాలు, ఫ్యాడ్స్ , మందులు, జ్యూట్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు అర్బన్ పార్క్ లో చిన్నారులతో కలిసి వనమహోత్సవంలో డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ చిన్ననాటి నుండి తన తండ్రి తనను ప్రోత్సహించేవాడని, తనలోని ప్రతిభను గుర్తించుకునేందుకు తనలో స్ఫూర్తిని నింపాడని అన్నారు. తన తండ్రిలో ఉన్న పాజిటీవ్ ఆలోచనలే తనను ఈ స్థాయికి చేర్చాయని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రి నెగిటీవ్ ఆలోచనలతో కాకుండా పాజిటీవ్‌గా ఆలోచనలు చేయాలన్నారు. అప్పుడే పిల్లలు ఏ లక్ష్యాన్ని అయినా సాధించగలరని అన్నారు. పిల్లల్లో ఉన్న వ్యాధిని చూడవద్దని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని సిద్ధం చేయాలని సూచించారు. సమాజంలో ఐదవ ఫిల్లర్‌గా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థలాంటి సంస్థలు ఉన్నాయని, ఈ సంస్థ ప్రభుత్వం నుండి వచ్చే సాయం కోసం ఎదురు చూడకుండా పిల్లలకు సాయం చేయడం అభినందనీయమని అన్నారు. అర్బన్ పార్క్ పిల్లల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పార్క్‌లో పిల్లలు సెలవు రోజుల్లో సరదాగా గడపవచ్చని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అటవీ శాఖ అధికారులు అండగా నిలబడడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రక్తదానం చేసి తమ పిల్లల్లో ధైర్యం నింపారని అన్నారు. ఒక రోజు అర్బన్ అటవీ పార్క్‌లో పిల్లలు సరదాగా గడిపేలా అధికారులంతో కలిసి చేసిన ఏర్పాట్లకు కృతజ్ఞతలు తెలిపారు. 50 మంది చిన్నారులకు మమత మేడమ్ ఉచితంగా నోట్‌బుక్స్, ప్యాడ్స్ అందించారని, అటవీ అధికారులు భోజనాలు ఏర్పాటు చేశారని, ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా చిన్నారులు నిశ్చింతగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌వో నాగేశ్వరరావు, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్ భాస్కర్, పి.రవిచందర్, పర్యావరణ అవార్డు గ్రహీత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

ఖమ్మం, జూలై 20, ప్రభాతవార్త

నేడు సోమవారం రోజున (జూలై 21) బోనాలు పండుగ పురస్కరించుకుని ప్రభుత్వ సెలవు సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జూలై 21న సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించుట లేదని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, కలెక్టరేట్ కు ప్రజలు ఎవ్వరు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం, జూలై 20 – ప్రభాతవార్త:



ఈ నెల 21వ తేదీ సోమవారం బోనాలు పండుగ ప్రభుత్వ సెలవు ఉన్నందున ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# పెద్ద ఆసుపత్రిలో పేదల ఇక్కట్లు

**దశాబ్ద కాలంగా అడ్రస్ లేని అంబులెన్స్..**

**స్పందించని ప్రభుత్వం..**

**వంద పడకలుగా మారినా.. మారని దుస్థితి**

ఇల్లందు, ప్రభాతవార్త

ఇల్లందు నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం.. ఇక్కడ పేద ప్రజానీకమే ఎక్కువ.. ఇల్లందు పట్టణం, మండలం కలిపి సుమారు 60 వేల మంది జనాభా కలిగి ఉన్నాయి.. ఈ ప్రాంతాల నుండే ఎక్కువ మంది ప్రజలు ఈ ఆసుపత్రికి వస్తూ ఉంటారు.. ఇతర ప్రాంతాల్లో ఏమైనా రోడ్డు ప్రమాదాలు జరిగినా, ఎవరైనా చనిపోయిన ఈ ఆసుపత్రికి తీసుకొస్తూ ఉంటారు.. ఇక్కడ ప్రజానీకానికి ఆరోగ్య సమస్యలు వస్తే సంవత్సరాలుగా ఈ పెద్ద ఆసుపత్రి పెద్దన్న పాత్ర పోషిస్తున్నది.. ఇక్కడ అవుట్ పేషెంట్లే రోజుకి సుమారు 6నుండి 7 వందల వరకు నిత్యం వస్తుంటారు.. అంతవరకు బాగానే ఉంది..కానీ రోగులకు అత్యవసర పరిస్థితులు వస్తే ఇతర ప్రాంతాలకు తరలించాలంటే అంబులెన్స్ సౌకర్యం లేక పేదలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.. ఆసుపత్రికి అవసరమైన అనేక సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వం ఈ చిన్న విషయంపై ఎందుకు దృష్టి పెట్టలేదో అర్థం కాని పరిస్థితి..

నియోజకవర్గ కేంద్రమైన ఇల్లందు పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ఈ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ లోకి మార్చి అభివృద్ధి చేశారు. ఇది కొంచెం పేదలకు ఉపశమనం కలిగించే విషయమే. కానీ అత్యవసర పరిస్థితుల్లో సమీప ప్రాంతాల్లోని ఆసుపత్రులకు వెళ్లాలంటే అంబులెన్స్ సౌకర్యం లేదు. అయితే ఇది నెలో రెండు నెలల విషయం కాదు. సుమారు గత పది సంవత్సరాలుగా అంబులెన్స్ లేదంటే ఆశ్చర్యం కలగక మానదు. ఈ ఆస్పత్రికి వచ్చిన అత్యవసర కేసులు అంబులెన్స్ లేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు కూడా లేకపోలేదు. కొన్ని సమయాల్లో ప్రైవేటు వాహనాలు అందుబాటులో లేక గంటలకొద్దీ వేసి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ మధ్యకాలంలో కొంతమంది నిరుద్యోగులు అంబులెన్స్ లను కొనుక్కొని ఆసుపత్రి సమీపంలో అందుబాటులో ఉంచారు. అయితే పేదలు అ కిరాయిలను భరించే స్థితి లేదు.



### ప్రజా ప్రతినిధులు స్పందించాలి..

దశాబ్ద కాలంగా ఈ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం లేదని విషయం తెలిసినప్పటికీ ఏ ఒక్క ప్రజా ప్రతినిధి అయినా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు లేకపోలేదు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు ఇలా వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధుల నిధుల నుండి అంబులెన్స్ లను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఎన్నికల సమయంలో ఇంటింటికి తిరిగి ఓట్లు అడిగి, గెలిచిన తర్వాత తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోకపోతే ఎలా అని ఏజెన్సీ పేదలు ఆవేదన చెందుతున్నారు.

### ఫలించని అధికారుల ప్రయత్నాలు..

ఇల్లందు, చర్ల, మణుగూరు తదితర ఆసుపత్రుల్లో కూడా అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వానికి ఆర్జీలు పెడుతూనే ఉన్నారు. కానీ వారి కృషి ఫలించడం లేదని తెలుస్తోంది.

### నిర్వహణపై సందేహాలు..

అంబులెన్స్ ను ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన తర్వాత వాటి నిర్వహణ పై సందిగ్ధం నెలకొన్నట్లు తెలుస్తుంది. అంబులెన్స్ కు డ్రైవరును సమకూర్చడంతో పాటు డీజిల్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అత్యవసర చికిత్స కోసం ఖమ్మం, కొత్తగూడెం లాంటి సుదూర ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లాలంటే రోగులే డీజిల్ పోయించుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇతర వాహనాల్లో వెళ్తే కిరాయిలను అధికంగా చెల్లించుకోవాల్సి వస్తుంది. కానీ ప్రభుత్వ ఆంబులెన్స్ లో డీజిల్ పోయించుకుంటే సరిపోతుంది. తక్కువ ఖర్చు అవుతుందని, అది పెద్ద ఇబ్బంది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### గవర్నర్ ను కలిసేందుకు యత్నం..

ప్రభుత్వానికి నివేదికల పంపినా, ప్రజా ప్రతినిధులను కోరిన సమస్య పరిష్కారం కనుచూపుమేరలో లేకపోవడంతో ఏకంగా గవర్నర్ ను కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఏజెన్సీ ప్రాంతానికి నోడల్ అధికారి గవర్నర్ కావడంతో ఆయనను కలిసి సమస్యలను వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. అయితే అంబులెన్స్ ల ఆవశ్యకతతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి నివేదికలు తయారు చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఇల్లందు ఏజెన్సీ ప్రాంతంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇతర ఆసుపత్రులకు అంబులెన్స్ సౌకర్యాన్ని తక్షణమే కల్పించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాను: డాక్టర్ హర్షవర్ధన్, ఆసుపత్రి సూపరింటెండెంట్.



ఆసుపత్రిలో అంబులెన్స్ సౌకర్యం అత్యవసరం. పలు సందర్భాల్లో యాక్సిడెంట్ కేసులు, ఇతర తీవ్ర ఆరోగ్య సమస్యలు ఉన్న పేషెంట్లు ఇక్కడికి వస్తున్నారు. రోగి పరిస్థితి తీవ్రంగా ఉంటే వెంటనే జిల్లా కేంద్రాల్లోని ఇతర ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ఆయా సమయాల్లో అంబులెన్స్ లేకపోవడం రోగులకు ఇబ్బందిగానే ఉంటుంది. అంబులెన్స్ మంజూరు చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాను. త్వరలోనే మంజూరు చేస్తారని ఆశిస్తున్న.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి, జూలై 20, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజకవర్గంలో సోమవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రానున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఈరోజు ఆదివారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంత్రుల పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ను ఎమ్మెల్యే



మీడియాకు వివరించారు. ఉదయం 11 గంటలకు కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించిన అనంతరం స్థానిక హైస్కూల్ గ్రౌండ్లో జరిగే పబ్లిక్ మీటింగ్లో మంత్రులు పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో జెన్కో సీఎస్ఆర్ నిధులు రూ.5.5 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బస్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం చెల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రులు పాల్గొని, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయనున్నారు. అనంతరం భూపాలపల్లి భాస్కరగడ్డలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించి, అనంతరం ఎస్పీ కార్యాలయంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా సింగరేణి సీఎస్ఆర్ నిధులు రూ.100 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించిన జిల్లా గ్రంథాలయాన్ని మంత్రులు, ఎంపీ ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాలన్నింటిలోనూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులుగా రవీందర్

భూపాలపల్లి, జూలై 20, ప్రభాతవార్త



భూపాలపల్లి టిప్పర్ లారీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా రొడ్డ రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలో టిప్పర్ లారీ అసోసియేషన్ యజమానులు సమావేశం కాగా చెరుకు తోట శ్రీరాములు గంపల రాములు నూకల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో రొడ్డ రవీందర్ ను ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి రూరల్, జూలై 20, ప్రభాతవార్త :



భూపాల్ పల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన దోమల దేవేందర్ గొంతు ఇన్ఫెక్షన్ తో అనారోగ్యం బారిన పడడంతో అది క్యాన్సర్ అని డాక్టర్లు చెప్పడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున ఆ విషయం తెలుసుకున్న దేవేందర్ పదవతరగతి స్నేహితులు 200708 బ్యాచ్ కి చెందిన వారు అందరూ కలిసి ఆ కుటుంబానికి 22 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక సంపూర్ణ చారి, రవి నాయక్, అంకం సురేష్, మామిడి సంతోష్, సంపత్, అఫ్రోజ్, శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## వికలాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రామచంద్ర మాదిగ**

**మండల అధ్యక్షుడిగా సాదా రమేష్ ముదిరాజ్ ఎన్నిక**

చిట్యాల, జూలై 20 ప్రభాతవార్త:



వికలాంగుల హక్కుల సాధన కోసం వికలాంగులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రుద్రార పు రామచందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో కో ఇంచార్జ్ అంబాల చంద్రమోళి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికలాంగుల మండల కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు దు దొడ్డే శంకర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రామచంద్ర మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్ లు హాజరై మాట్లాడా రు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులందరికీ రూ 6 వేల పింఛన్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. హామీల అమలు కోసం మందకృష్ణ మాదిగ భూపాలపల్లి జిల్లాలో ఈనెల 25న పర్యటనకు వస్తున్న నేపథ్యంలో వికలాంగులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చిట్యాల మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా నవాబుపేట గ్రామానికి చెందిన సాద రమేష్ ముదిరాజ్ రెండవసారి ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షులుగా ఎండి మున్నేరు, జేరిపోతుల ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా అన్నారపు రమణ కుమార్, సహాయ కార్యదర్శిగా చిలువేరు రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకుడు నేరెళ్ల ఓదెలు మాదిగ, జిల్లా ,మండల నాయకులు గాజుల బిక్షపతి మాదిగ, మంద తిరుపతి, సురేష్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకలే ముస్లిం పండుగలు

పాల్వంచ టౌన్, జూలై 20 - ప్రభాతవార్త:

ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్, బక్రీద్, మొహర్రం, పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో గత పది రోజులుగా నిర్వహించిన ముస్లింల పండుగ కొడిపీరీల మహోత్సవం ముగింపు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. పాత పాల్వంచ జండాలబజార్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ప్రతి ఒక్కరూ పరోపకారంతో తోటి వారికి సహాయపడాలన్నారు. పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,కొడిపీరీల ఉత్సవాల నిర్వాహకులు బాబుమియ, అజ్మత్ అలీ, యాకుబ్ అలీ, గుమ్మ వలి, జాకీర్, హఫీజ్, రహమత్ అలీ, యాసీన్ పాషా, మోలాలి, పిల్లల ఆదినారాయణ, యాదయ్య, జానీ, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజమార్పు సాధ్యమవుతుంది

**- బామ్‌సెఫ్ తెలంగాణ ఇంచార్జి నల్లా శ్రీధర్**

కొత్తగూడెం టౌన్, జూలై 20 - ప్రభాతవార్త:



చదువుతోనే సమాజ మార్పు సాధ్యమవుతుందని, బామ్ సెఫ్ నేషనల్ క్యాడర్, తెలంగాణ ఇంచార్జ్ నల్ల శ్రీధర్ అన్నారు. ఆదివారం రామవరం లోని ఎస్సిబి నగర్ మోదర్న్ ఇక్రా స్కూల్లో జరిగిన బామ్ సెఫ్ క్యాడర్ క్యాంపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చరిత్ర లో ఏంజరిగింది, జరుగుతుంది, జరగబోతుంది అనే విషయాల పైన అవగాహనను పెంచుకోవాలన్నారు. చరిత్ర, సమాజం ఎడల మిడిమిడి జ్ఞానం చాలా నష్ట దాయకమని తెలిపారు. విద్య లేకపోతే, విజ్ఞానం లేకుండాపోతోంది, విజ్ఞానం లేకపోతే నైతికథ లేకుండా పోతుంది, నైతికత లేకపోతే ఐక్యత లేకుండా పోతుందన్నారు. భారతదేశ సామాజిక ఉద్యమకారులైన వారిని నిత్యం మన నం చేసుకోవాలన్నారు.బిర్సా ముండ ఆధ్వర్యంలో 17వ శతాబ్దంలోనే మాభూమి మాదేనంటూ, స్వాతంత్ర ఉద్యమం నడిపి విముక్తి కోసం పోరాటం చేసిన ఘనత మనకి ఉందన్నారు. కేరళలో నారాయణ గురు ప్రజలందరినీ గుడులకు అనుమతించాలని ఉద్యమించడమే కాకుండా, వందలాది గుడులను నిర్మించి విద్య నేర్పించారని తెలిపారు. 1902లోనే మొదటిసారి 50 రిజర్వేషన్లను అమలు చేసిన సాహు మహరాజ్ ఆదర్శనీయుడన్నారు. మద్రాస్ లో పెరియార్ ఇ.వి.రామసామి నేతృత్వంలోనే అందరికీ సమానత్వాన్ని అమలు చేశారన్నారు. రాష్ట్ర పిత జ్యోతిబా పూలే ఆధ్వర్యంలో 200 సంవత్సరాల క్రితమే బాలికలకు పాఠశాలలు నిర్మించి విద్యను అందించారని వెల్లడించారు.వీరందరికీ ఆదర్శమైన గౌతమ బుద్ధుడు మానవతా విలువలను, మనిషి జీవన విధానాన్ని, నైతిక విలువలను బోధించడమే కాకుండా, ప్రపంచ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడుగా పేరుగాంచి అభివృద్ధికర సమాజానికి బాటలు వేశారన్నారు. బుద్ధిజాన్ని ఎల్లలు దాటించిన సామ్రాట్ అశోక అడుగుజాడల్లో నడిచిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధున్నీ , రాష్ట్ర పిత పూలేని గురువులుగా ప్రకటించుకొని, ప్రపంచ విద్యావంతుడుగా పేరుగాంచి, అందరికీ సమానత్వాన్ని పంచే రాజ్యాంగాన్ని మనకి అందించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరి ఇంట్లో రాజ్యాంగం ఉండాలని శ్రీధర్ అన్నారు. కాగా క్యాడర్ క్యాంపకు ముందు మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, మొక్కల ప్రేమికుడు చిరంజీవి ఆఫాన్, సంతోష్ కుమార్లు అతిథులకు మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం క్యాంప్ కు గుర్తుగా బాసిత్ నేతృత్వంలోసుగుణారావు, ఎస్ వెంకటేశ్వర్లు, గోనె శ్రీకాంత్, బాలశౌరి, మల్లెల రామనాథం, కొండ పెద్దన్న, శివ, నబీ సాహెబ్, పర్వీన్, వేంకటముత్యం, కృష్ణయ్య , ఛత్రునా యక్, ప్రసాద్ లు స్కూల్లో మొక్కలను నాటారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గణపురం జూలై 20 ప్రభాతవార్త



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం గణపురం మండల కేంద్రంలో జరిగింది.199697 సంవత్సరంలో విశ్వభారతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా తాము చదువుకున్న సమయంలోని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు కుటుంబ విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గణపురం,జూలై 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఓ గుజ్జుల లావణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విభాగంలో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఉందని ఈ అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని లావణ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు కేజీబీవీ లో సంప్రదించాలన్నారు.

# లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

*మహబూబాబాద్ టౌన్ . జూన్20. ప్రభాత వార్త :*

హైదరాబాద్ ఆషాఢ మాస బోనాల సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళి నాయక్, వారి సతీమణి ఉమా మురళి నాయక్ కుటుంబ సమేతంగా లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆదివారం దర్శించుకున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉమా మురళి నాయక్ అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. తర్వాత ఎమ్మెల్యే కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే డా. మురళి నాయక్ గారు



మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో, ఆయురారోగ్యంతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఇది నా మొదటి సారి లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని దర్శించడం అని తెలిపారు. నేను కోరుకున్నది జరిగితే భవిష్యత్తులో అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొని బంగారు బోనం సమర్పిస్తాను అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

# విశ్వసనీయత కోల్పోతున్న ఏసీబీ శాఖ

**- తప్పుడు సమాచారంతో మున్సిపల్ కార్యాలయంలో సోదాలు**

**- ఉద్యోగుల సొంత డబ్బులు సీజ్ చేసిన అధికారులు**

**- వందల ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయి**

**- రెవెన్యూ శాఖలో తనిఖీలు నిర్వహిస్తే 100 ఎకరాల ప్రభుత్వ భూమి తాలూకు నిజాలు బయటకు వస్తాయి**

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములు**

*పాల్వంచ టౌన్, జూలై 20 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో గల మున్సిపల్ కార్పొరేషన్ సబ్ డివిజన్ లో గత శుక్రవారం జరిగిన ఏసీబీ దాడి పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంగా ఉందని తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కనకాల అనంత రాములు అభిప్రాయపడ్డారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, ఏసీబీ అధికారులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రెవెన్యూ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తే ప్రభుత్వ భూములు, దేవాదాయ సంబంధించిన భూములు, పాల్వంచ పట్టణ పరిసర ప్రాంత చెరులకు సంబంధించిన అనేక అక్రమాలు వెలుగు చూస్తాయని తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న విషయం



అనునిత్యం ఏదో ఒక దినపత్రికలో ప్రచురితం అవుతున్నా అటువైపు అధికారులు కన్నెత్తి చూడక పోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. భూకబ్జాలకు పాల్పడుతున్న వారిలో ప్రముఖంగా రాజకీయ నాయకులు, వాళ్ల అనుచర గణం, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఉన్నారని పేర్కొన్నారు. ఉదాహరణకు కొత్తగూడెం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కుటుంబం, వారి అనుచరులు పాల్వంచ చుట్టుపక్కల వందలాది ఎకరాలు కబ్జా చేసిన విషయం పట్టణ ప్రజలందరికీ తెలిసినప్పటికీ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. కొంతమంది తాము కబ్జా చేసిన ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు, రిసార్ట్లు, పెద్దపెద్ద ఫంక్షన్ హాల్స్ కడుతున్నా అవేమి అధికారుల కళ్ళకు కనపడట్లేదా వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు అని అధికారులను సూటిగా ప్రశ్నించారు.

**- వనమా హయాంలో పాల్వంచ మున్సిపాలిటీలో భారీ కుంభకోణం**

మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు హయాంలో పాల్వంచ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన చింతా శ్రీకాంత్ చేసిన అవినీతి కుంభకోణాలు గతంలో తాను వెలుగులోకి తీసుకొచ్చినప్పటికీ నేటికీ చర్యలు తీసుకున్నందుకు అధికారులు వెనకాడటం ఆశ్చర్యాన్ని గురిచేసిందన్నారు. గత ప్రభుత్వంలో కమిషనర్ శ్రీకాంత్ కుక్కలకు క్యాబెక్టమీ పేరుతో సుమారు 50 లక్షలు అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త సాకుతో కోటి 50 లక్షలు అవేకాక హరితహారం పేరుతో ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొట్టాడని వివరించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణకు సంబంధించిన సమాచారాన్ని నేను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని సమగ్ర విచారణ చేపట్టి పాల్వంచ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ ,దేవాలయ, ఫారెస్ట్, చెరువుల భూములకు సంబంధించిన రికార్డులు పరిశీలించి వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఏసీబీ అధికారులు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు తమ ఉనికిని కాపాడుకోవడానికి తప్పుడు సమాచారంతో కార్పొరేషన్ సబ్ డివిజన్లో సోదాలు నిర్వహించి అధికారుల జేబుల్లో ఉన్న చిల్లరను జమ చేయడం సమంజసం కాదని తెలిపారు.

**– ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందా ..? లేక నిద్ర పోతుందా..?**

పాల్వంచ పట్టణంలో ప్రభుత్వ మరియు ఇరిగేషన్ సంబంధించిన భూముల్లో బహుళ అంతస్తుల బిల్డింగులు, రిసార్ట్లు, మ్యారేజ్ ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తున్నా చర్యలు మాత్రం సున్నా. 444,817,727,999..ప్రభుత్వ సర్వే నంబర్లలో అక్రమ కట్టడాలు చేపడుతున్నా మరియు రాతి చెరువు, చింతలచెరువు, మేడికుంట చెరువుల కాలువలు అన్యాక్రాంతం అయిపోయి నప్పటికీ పట్టించుకునే నాథుడు కరువు అయ్యాడని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ పాల్వంచలో జరుగుతున్న భూ కుంభకోణాలు, అవినీతిపరులైన అధికారులపై చర్యలు చేపట్టి ప్రజల మన్నలను పొందాలని కోరారు. ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాను వెల్లడించిన విషయాలు ఏసీబీ అధికారులు సుమోటోగా తీసుకున్న లేక తనను స్వయంగా వచ్చి ఫిర్యాదు చేయమన్న చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పాల్వంచ మండలంలో జరిగే భూ దందాలపై రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ మైనేని బాబు,సొసైటీ డైరెక్టర్లు జరబన సీతారాం బాబు,సుధాకర్, బత్తిన దుర్గారావు గౌడ్ నాయకులు రేగల్ల శ్రీను,చంద్ర రవి తదితరులు పాల్గొన్నారు..

# టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులైనా దుర్గ ప్రసాద్

**- శుభాకాంక్షలు తెలియజేసిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

*కరకగూడెం,ప్రభాత వార్త:*

మండల కేంద్రంలో నూతనంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులైన నల్లపు దుర్గ ప్రసాద్ మండలానికి విచ్చేసిన సందర్భంగా వారినీ స్వగృహానికి ఆహ్వానించి, టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ ,తాళ్లూరి చక్రవర్తి, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆళ్ల సర్వేశ్వరరావు తో కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన నాయకులు మిట్టపల్లి నితిన్ ,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు ,మండల నాయకులు బరపాటి వెంకన్న , షేక్ రఫీ , వగలబోయిన శ్రీను , రాజేంద్రప్రసాద్ ,గాంధర్ల రామనాథం తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, తొర్రూరు**

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*బయ్యారం,ప్రభాత వార్త,జులై 20.*



బయ్యారం మండలం చర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జాఫ్రాబాద్ గ్రామానికి చెందిన మాలోత్ శ్రీను (37) హార్ట్ స్ట్రోక్ తో ఇటీవల మరణించాడు. మాలోత్ శ్రీను బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200203 లో పదో తరగతి వరకు చదివాడు. స్నేహితుడు చనిపోయిన విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు (200203) పదో తరగతి బ్యాచ్



స్నేహితులు వాట్సప్ వేదికగా ఒకరికొకరు చర్చించుకుని తోచిన ఆర్థిక సహాయం అందించారు. ఇలా సమకూరిన రూ.65,000 వేల రూపాయలు శ్రీను కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. స్నేహితుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలవడంతో పలువురు వీరిని అభినందించారు. పోతుగంటి: సుమన్ మహేందర్, షాలర్, లాల్ సింగ్, సోమేశ్, రాంబాబు, భార్గవ్, రాజవంశీ, యాకయ్య, ప్రసాద్, సైదులుబాబు, రవి, మంగీలాల్, రాంబాబు, రవి,అశోక్,సురేష్,పవన్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా సత్కారాన్నిపొందిన గుగులోతు కిషన్ నాయక్

*మహబూబాబాద్ బ్యూరో ,ప్రభాత వార్త ,*



జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా గిరిజన సామజిక చైతన్య వేదిక సత్కారాన్నిపొందిన గుగులోతు కిషన్ నాయక్ హైదరాబాదులోని హ్యూమన్ రైట్స్ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అనేక సామాజిక అంశాలపై ఉద్యమాలు చేస్తూ దళిత, గిరిజన, ఆదివాసి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గులోత్ కిషన్ నాయక్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రము, సత్కారం పొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది రఘునాథ్, ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా రిటైర్డ్ ప్రొఫెసర్ డా!! గాలి వినోద్ కుమార్ గారు హాజరై మానవ హక్కులు విలువలు అనేక సామాజిక పరిస్థితుల పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని నలుమూలల నుంచి మనవహక్కుల మీద పనిచేస్తున్నటువంటి కార్యకర్తలు వివిధ సంఘ నాయకులు హాజరవ్వటం జరిగింది.

# సొంతింటి కల సాకారమైన వేళ

**సంతోషం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు.. 331 ఇండ్లు మంజూరు.. 323 పనులు మొదలు. వికలాంగులకు 50 బస్తాల సిమెంటు,**

*ఆలేరు, జులై 20 ప్రభాతవార్త*

ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నిజమవుతుంది. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టినప్పటి లబ్ధిదారులో ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తుంది,ఆలేరు మండలానికి ఇప్పటివరకు 331 ఇండ్లు మంజూరు చేయగా, 323 మంది లబ్ధిదారులు ప్రారంభించుకున్నారు.ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పలుచోట్ల ఇంటి నిర్మాణ పనులు భూమి పూజ చేశారు. వికలాంగులకు, అతిపేద కుటుంబాలకు 50 బస్తాల సిమెంటును అందజేసి గృహప్రవేశం సమయంలో పట్టుబట్టలు పెడతానని ప్రభుత్వ బీర్ల ఐలయ్య ప్రకటించారు. ఇండ్ల నిర్మాణ వేగవంతం.... పేదలకు సొంతింటి నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం ప్రవేశపెట్టింది. మండలంలో ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను చకచకా చేస్తున్నారు. పేదల సొంతింటి కల నెరవేరుతుండడంతో లబ్ధిదారుల ముఖంలో చిరునవ్వులు చింతిస్తున్నాయి. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి అధికారులు మంజూరు పత్రం అందజేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలేరు మండలం లో 16 గ్రామాలు ఉన్నాయి, ఇందులో ఇండ్లు మంజూరు చేసి లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. తరగతిన ఇండ్లు నిర్మించుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షి స్తూ తాగు సూచనలను సలహాలు ఇస్తున్నారు.

ఇప్పటివరకు 331 ఇండ్లు మంజూరు అయితే ఇందులో 323 ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఎన్నో ఇండ్లు ఇల్లు సరిగా లేక ఇబ్బంది పడుతూ వస్తున్న పేదల కుటుంబాల వారు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో సొంత ఇంటిని నిర్మించుకుంటే ఇక తమ కష్టాలు దూరమవు తాయని భావిస్తున్నారు.

**ప్రభుత్వానికి రుణపడి ఉంటా...**
**కళ్లెం రామ్ నరసయ్య. మంతపురి.**



. ఇల్లు లేక చాలా అవస్థలు పడ్డ.. సొంతింటి కల ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఇప్పటివరకు ఇల్లు మంజూరు కాలేదు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం వచ్చాక మా భార్య పేరు మీద ఇల్లు మంజూరు చేసింది.



**ఇంటి బిల్లు కూడా వచ్చింది..**
**. సోప్పోజు వరమ్మ. మంతపురి**



తొందరగా నిర్మాణం పూర్తి చేసుకుని సొంతింటిలో ఆనందంగా ఉం టాం.. ఇంటి బిల్లు కూడా వచ్చింది..... గతం లో ఉన్న ఇల్లు ఇబ్బం దిగా ఉండే ది, ప్రభుత్వం ఇందిర మ్మ ఇల్లు ఇవ్వడం తో కట్టుకున్న ఇల్లు నిర్మాణం స్లాబ్ వరకు పూర్తయి 4 లక్షలు కూడా వచ్చాయి, త్వరగా ఇల్లు పూర్తి చేసి పేదలకు ప్రభుత్వం ఇంటి నిర్ణమం అందిస్తున్న సాయం ఎంతో మేలు చేస్తుందని, మా ఎమ్మెల్యే గృహప్రవేశంకు పట్టు వస్త్రాలు ఎత్తు ఈ యాట కూడా ఇవ్వడం సంతోషదాయకం, మా ఊరిలో పోటీ పడుతున్నాము..

# కుమ్మరి సంఘం బలోపేతానికి కృషి చేయాలి



*ఆలేరు జులై 20 ప్రభాతవార్త*

కుమ్మరి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆలేరు మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్ లు అన్నారు. ఆదివారం ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరి సంఘం సాంప్రదాయాలకు నిలయంగా ఉండాలని ఐక్యంతో ఉన్నప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుందని యువత నేతృత్వ లక్షణాలను ప్రోత్సహించి మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న కల నెరవేరిందని ఇది మన సమాజాన్ని కొత్త శకం ప్రారంభమైందని ,సాయి గూడెం గ్రామ శాఖ అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు సంగం గ్రామ అభివృద్ధికి కుల ఐక్యతకు యువత భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. అనంతరం సాయి గూడెం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా గంగ దారి పరమేష్, ఉపాధ్యక్షుడిగా గంగాధరి సాయికిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దరిపెల్లి ప్రవీణ్ కుమార్, గంగ దారి సత్తయ్య, గంగాధరి మహేందర్ ,గంగాధరి పరమేష్, గంగాధరి శ్రవణ్ కుమార్, గంగదారి మల్లేష్, గంగదారి శివకుమార్ ,గంగాధరి శ్రీకాంత్, పాల్గొన్నారు

# ద్రవ జీవామృతం తో భూసారం పెరుగుతుంది

*' నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:*

ద్రవ జీవామృతం తో భూసారం పెరుగుతుందని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్. మొలగూరి గోపయ్య (గోపి) తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ వరి సాగు పనుల్లో బిజీగా ఉన్నారు. కొందరు రైతులు వరి విత్తనాలు వెద జల్లుతున్నారు, ఇంకా కొందరు రైతులు నారు మడుల దశలో ఉన్నాయి. ఇంకా కొందరు రైతులు నాట్లు వేస్తున్నారు. కాబట్టి ఇప్పటి నుండే ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా జీవామృతం వాడాలన్నారు. ఈ దశలో ఎలాంటి రసాయన ఎరువులు ఉపయోగించకుండా మీ కుటుంబ ఆరోగ్యం కోసం ఒక పెద్ద మడి లేదా అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. నేలలో సారం పెరగాలంటే తప్పనిసరిగా జీవామృతం వాడాలి. ఈ జీవామృతం వాడడం వలన నేల సారం



పెరగడం తో పాటు పంట రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నాణ్యమైన పంట దిగుబడి వస్తుంది. ఖర్చు కూడా ఉండదన్నారు. జీవామృతం తయారు చేసే విధానానికి కావలసిన పదార్థాలను ఉపయోగించాలన్నారు.200 లీటర్ల నీరు పట్టే డ్రమ్ లో నీటిని నింపాలి.5 లీటర్ల దేశీ ఆవు మూత్రం,2 కిలోల తాజా ఆవు పెండ,ఒక కిలోల పాత బెల్లం లేదానాలుగు తాటి పండ్లుఒక కిలోల పప్పుల పిండి పిడికెడు పుట్ట మట్టిపై వన్నీ డ్రమ్ లో కలపాలి. ఉదయం ఒక సారి సాయంత్రం ఒకసారి సవ్య దిశలో కలియ తిప్పాలి. 48 గంటల తర్వాత అంటే 2 రోజులకు మనకు కావాల్సి న జీవామృతం తయారు అవుతుంది.తయారు ఐన ద్రవ జీవామృతం ద్రావణాన్ని నేలకు నీటి ద్వారా పట్టించాలి. ఈ జీవామృతం నేలలోని నేలకి ఉపయోగ పడే సూక్ష్మ జీవులకు ఆహారంగా ఉపయోగ పడుతుంది. ఆ సూక్ష్మ జీవులు నేలలో సేంద్రియ కర్భన శాతం పెంచెందుకు దోహద పడతాయి. ఇలా పంట కాలంలో నాలుగు నుండి ఐదు సార్లు సార్లు పైగా వాడితే నేలలో సేంద్రియ కర్భన శాతం పెరుగుతుంది. అలాగే పంటపై కూడా పిచికారీ చేయవచ్చు. నేల ఆరోగ్యంగా ఉంటుంది. పంట ఆరోగ్యంగా వస్తుంది అన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి



*ఆలేరు జులై 20 ప్రభాతవార్త*

ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునుర్ వీరేశం అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఈనెల 22న నిర్వహించే బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్, రాచకొండ జనార్ధన్, మొరిగాడి చంద్రశేఖర్, పద్మ సుదర్శన్, గొట్టిపాముల రాజు, కేమిడి ఉప్పలయ్య, ఇక్కిరి సహదేవ్, అంజిబాబు, బాంబే రవి, కటకం నరేందర్, ఎలగందుల సురేష్, ప్రభాకర్, సముద్రాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# పాడిపంటలతో వర్ధిల్లాలి

*కోదాడ, జూలై 20, ప్రభాతవార్త:*

వర్షాలు సమృద్ధిగా కురిసి కోదాడ పరిసర ప్రాంతాలు పాడిపంటలతో వర్ధిల్లాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆకాంక్షి ంచారు ఆదివారం పట్టణంలోని బొడ్రాయి మాతకు వర్షాలు కురవాలని ఆశిస్తూ పట్టణవాసులు నిర్వహించిన జలాభిషేక కార్యక్రమంలో పాల్గొని బొడ్రాయి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పరిసర ప్రాంతాల ప్రజలు వ్యవసాయ రంగం పైననే ఎక్కువగా ఆధారపడి ఉన్నారన్నారు ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులతో ఇప్పటివరకు సక్రమంగా వర్షాలు కురియకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు వర్షాలు సమృద్ధిగా కొరయడం కోసం బొడ్రాయి అమ్మవారికి జలాభిషేక కార్యక్రమం నిర్వహించడం శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవేటి రామారావు ,పడిమరి వెంకటనారాయణ ,పడిమరి నారాయణ రావు, గరిణె శ్రీధర్,



ఉమామహేశ్వరీ, ఇమ్మడి రమేష్ సంధ్య ,గాధం శెట్టి శ్రీను ,వెంపటి ప్రసాద్ , సాయి ,యర్రా శ్రీనివాసరావు, మహాకాలి సత్యనారా యణ, హుస్సే న్రావు.హైమ, కొందూరి మాధవి, వేంపటి రమా, స్వాతి, గరినే అనుపమ పాల్గొన్నారు.

# భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు

*నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:*

జిల్లాలో గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాల కు పక్కా భవనాల నిర్మాణానికి గాను నిధులు మంజూరు అయ్యాయి. 20 గ్రామపంచాయతీ భవనాలకు, 19 అంగన్వాడి కేంద్రాలకు రూ. 6.28 కోట్లు ప్రభుత్వము విడుదల చేసింది. ఒక్కొక్క గ్రామపంచాయతీ పక్కా భవన నిర్మాణానికి 20 లక్షలు, అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలు చొప్పున మంజూరయ్యాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు కావడంతో భవనాల నిర్మాణానికి స్థలాలను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. కొంతకాలంగా అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. సొంత భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఇబ్బందులు తొలగనున్నాయి. జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు ఉండగా 306 గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు ఉన్నాయి. మిగిలిన గ్రామపంచాయతీలు అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. జిల్లాలో 1209 అంగన్వాడి కేంద్రాలు కేంద్రాలకు మాత్రమే పక్క భవనాలు ఉన్నాయి. మిగిలినవి ప్రభుత్వ పాఠశాలల్లో, అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె చెల్లించాలంటే ప్రభుత్వానికి ఆర్థిక భారం పడుతుంది. పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించేలా భవనాలను నిర్మించనున్నారు. దీంతో ఇబ్బందులు తొలగనున్నాయి. సంవత్సరాల తరబడి అద్దె చెల్లిస్తుండడంతో అదనపు భారం పడగా కొద్ది రోజుల్లో భారం తగ్గనుంది.

# నిందితుల రిమాండ్

*నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:*

16 సంవత్సరాల మైనర్ బాలికకు ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి మోసం చేసిన కేసులో ఖమ్మం జిల్లాకు చెందిన 24 సంవత్సరాల యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. యువకుడికి సహకరించిన మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పిసిసి ఎఫ్ ఓ స్వర్ణ మేడం కు మెమోరండం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

*కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వారు 30 పడకల గల నూతన ప్రభుత్వ హాస్పిటల్ మంజూరు కాగా హాస్పిటల్ కు కావలసిన భూమిని కేటాయించగలరని కోరుతూ.. పిసిసి ఎఫ్ ఓ స్వర్ణ మేడమ్ కు మెమోరాండం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ అద్యక్షులు సుంకరబోయిన మొగిలి. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి !!, ఎక్స్ ఎంపీపీ కొత్తగూడ బానోత్ విజయ రూప్సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్. మాజీ వైస్ ఎంపీపీ జంపయ్య, .బూర్క పుష్పలత నరేందర్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ.గుమ్మడి సమ్మయ్య కొత్తగూడ టౌన్ అధ్యక్షులు.కొత్తగూడ ఎక్స్ సర్పంచ్ మల్లెల రణధీర్.



కొత్తగూడ మండల యూత్ అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నోముల ప్రశాంత్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓ బి సి నాయకులు వల్లపు రంజిత్. కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు వెల్దండి వేణు. మల్లెల లక్ష్మణ్. యాకూబ్ పాషా. ఇమ్రాన్. తదితరులు




## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

*కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతప్రభాతవార్త*



రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు రూ.4,95,860 గల చెక్కులను కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ అద్యక్షులు సుంకరబోయిన మొగిలి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు (లావణ్య వెంకన్న.)కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్.స్థానిక కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్.మల్లెల లక్ష్మణ్. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంపదను పరిశీలించిన పిసిసిఎఫ్

## అడవుల రక్షణ గురించి సిబ్బందికి సూచనలు

*గూడూరు, జూలై 20, ప్రభాతవార్త*



అటవీశాఖ గూడూరు వైల్డ్‌లైఫ్ డివిజన్ పరిధిలోని అడవులను, పర్యాటక కేంద్రాలను అటవీశాఖ తెలంగాణ పిసిసిఎఫ్ డాక్టర్ సిహెచ్ సువర్ణ ఆదివారం సందర్శించారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం గూడూరుకు చేరుకున్న పిసిసిఎఫ్ తొలుత మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలోని భీమునిపాదం ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ విస్తరించి ఉన్న అడవులతో పాటు జలపాతాన్ని సందిర్శించారు. జలపాతం ఉరకలు వేసే సమయంలో అక్కడి సుందర దృశ్యాలను తిలకించేందుకు వచ్చే సందర్శకుల సౌకర్యం కొరకు అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కొత్తగూడ మండలంలోని గుంజేడు అటవీప్రాంతాన్ని పరిశీలించిన పిసిసిఎఫ్ ముసలమ్మతల్లి ఆలయానికి వెళ్లి



అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఏర్పాటు చేయనున్న ఎకోటూరిజం పార్కుకు సంబంధించి చేపట్టాల్సిన పనుల గురించి జిల్లా అటవీ అధికారులతో చర్చించారు. ఆ ప్రాంతంలో అడవుల విస్తీర్ణాన్ని అధికారులు మ్యాపు ద్వారా పిసిసిఎఫ్‌కు వివరించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని కూడా ఆమె తిలకించారు. అనంతరం కొత్తగూడ, గంగారం మండలాల్లోని అడవులను, అటవీ రక్షణ కొరకు ఏర్పాటు చేసిన వాచ్ టవర్స్, గ్రీన్‌హిల్స్ క్యాంపింగ్ సైట్‌తో పాటు ఇతర నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అడవుల రక్షణ గురించి తీసుకోవాల్సిన చర్యల గురించి స్థానిక అధికారులకు, సిబ్బందికి పిసిసిఎఫ్ పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం సర్కిల్ సిసిఎఫ్ భీమానాయక్, మహబూబాబాద్ డిఎఫ్ఓ విశాల్‌బత్తుల, గూడూరు ఎఫ్‌డిఓ చంద్రశేఖర్‌రావు, గూడూరు, కొత్తగూడ, గంగారం రేంజ్‌ల ఎఫ్‌ఆర్వోలు డిఆర్వోలు, ఎఫ్‌ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబానికి హార్ధిక సహాయం అందజేసిన మాజీ ఉపసర్పంచ్ సురేష్

*కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త*



మండలం లో ని తాటి వారి వేంపల్లి గ్రామపంచాయతీలో మాసంపల్లి తండాకు చెందిన ఇటీవల కారు యాక్సిడెంట్ లో మాలోతు రెడ్డి కొడుకు మాలోపు చందు మరణించగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా మాజీ ఉప సర్పంచ్ గూగు లోతు సురేష్ నాయక్ ఆర్థిక సహాయంగా నాలుగువేల రూ.4000 అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఏ సీతారాం నాయక్ జి దశరథ్ నాయక్ జి భగవాన్ నాయక్ ఏ నరసింహ నాయక్ జి నరేష్ ఏ హరి బి బాలాజీ నాయక్ బి రాజు జి మూర్తి తదితరులు పాల్గొని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పొదుపు సంఘాల మహిళలకు ఫర్నీచర్ అందజేత


*కేసముద్రం, జూలై 20, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల, అన్నారం గ్రామాలకు చెందిన పొదుపు సంఘాల మహిళలకు వేం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫర్నిచర్ అందజేసారు. ఈమేరకు ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ఈ ఫర్నీచర్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని డ్వాక్రా సంఘాలకు నూతన భవనాల నిర్మాణాలకు, ఇతర సౌకర్యాల అవసరాలకు వేం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయమందించేందుకు తాను భాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మందాటి కళావతితో పాటు మూల లావణ్య, గంట కవిత, జల్లె రజిత, కొయ్యగూరి కవిత, కొమ్మాల పద్మ, గంట పుష్పలత, గాడిపెల్లి ప్రమీల, పెదగాని సుజాత, మీనా, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎల్లగౌడ్, బాలకృష్ణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జయేందర్‌రెడ్డి, చందు, పృధ్వి, వాసు, రామచంద్రు పాల్గొన్నారు.




## మార్కెట్ చైర్మన్‌కు ఎమ్మెల్యే దొంతి అభినందన

*కేసముద్రం, జూలై 20, ప్రభాతవార్త*



ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ల సంఘం గౌరవాధ్యక్షుడిగా ఎన్నికైన కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందించారు. ఈమేరకు ఆదివారం నర్సంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్కెట్ చైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్ల సంఘం ఎన్నిక ప్రక్రియ ఆదివారం నర్సంపేటలో నిర్వహించినట్లు సంజీవరెడ్డి తెలిపారు.

## గ్రీన్ హిల్స్ క్యాంపింగ్ ను సందర్శించిన పీసీసీఎఫ్

*గంగారం జులై20 ప్రభాతవార్త*

గంగారం మండలంలోని మడగూడెం గ్రీన్ హిల్స్ క్యాంపింగ్ సైట్ ను ఆదివారం పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ సందర్శించి ఈ సందర్భంగా పిసిసిఎఫ్ డా,, సువర్ణ మాట్లాడుతూ రేంజ్ సిబ్బందికి అటవీ రక్షణలో భాగంగా పోడు నారకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోడు నరుకుతే కఠిన చర్యలు ఉంటాయని చెట్లను నరకాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అనంతరం పోనుగొండ్ల అడవిలో ఏర్పాటు చేసిన వాచ్ టవర్ ను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జోన్ సిసిఎఫ్ బిమానాయక్,మహబూబాబాద్ డిఎఫ్ ఓ విశాల్ ఎఫ్ డిఓ చంద్రశేఖర్ ,కొత్తగూడ గంగారం రేంజ్ అటవీ క్షేత్రాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రమాణ స్వీకారంలో పాల్గొననున్న ఐటీ మంత్రి

కాటారం, జూలై 20, ప్రభాతవార్త



నేడు ఉదయం 11గంటలకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని గ్రంధాలయం జయశంకర్ భూపాలపల్లిలో జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా కోట రాజబాబుకు జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవంకుతెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అందరూ కార్యక్రమానికి హాజరై విజయోత్సవాన్ని ఘనంగా చేయవలసిందిగా ..కాంగ్రెస్ పార్టీ కాటారం..మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి కోరారు.

## రైతులకు సరిపడా యూరియా అందించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలి

నర్సంపేట, జూలై 20, ప్రభాతవార్త




రైతుల ప్రస్తుత తక్షణ అవసరాలైన సరిపడా యూరియా, పంట రుణాలు రెండు లక్షల రుణమాఫీని భేశరతుగా అందించి ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రతినిధి బృందం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, సావిత్రి, రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్లయ్య, ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, సహాయ కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, ఏఐఏడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామిల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ప్రస్తుత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజనల్లో గత సంవత్సరం కంటే 40 శాతం తక్కువ పంటలు వేసిన అందుకు తగిన విధంగా సరైన వ్యవసాయ ప్రణాళిక రూపొందించి పంట రుణాలు ఎరువులు, రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని రైతుల పంటలకు సరిపడా యూరియా దొరకకా రోజంతా లైన్‌లో నిలబడి అష్ట కష్టాలు పడితే ఒకటి రెండు బస్తాలకు మించి ఇవ్వడం లేదని మరోవైపు రైతుల్లో కన్ఫ్యూజన్ నింపే విధంగా సరిపడా ఉందని ఒక వైపు ప్రత్యామ్నాయంగా వెతకాలని మరోవైపు డీలర్లే కృత్తిమ కొతరతను సృష్టిస్తున్నారని ఇంకోవైపు పరస్పర విరుద్ధమైన ప్రకటనలతో కలం వెళ్లబుచుతూ రైతులు యూరియా కొరతను మాత్రం తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పోతుగంటి కాశి వస్సుల కిరణ్, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, జూలై 20, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఆదివారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు సమిష్టిగా చేయి చేయి కలిపి అధిక మెజార్టీ వచ్చే విధంగా చేయాలన్నారు. నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు, కల్పిస్తూ రైతులకు మోటర్ పంప్‌సెట్లు, పైపులు అందుబాటులో ఉంచే విధంగా చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసినటువంటి అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నాన్నారు. రైతుల పంటలకు నష్టపరిహారం అందేవిధంగా చేశామన్నారు. మండల పార్టీ అధ్యక్షులుసుకినె రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, వంగేటి అశోక్, మోతె జైపాల్‌రెడ్డి, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, నాతి వెంకటేశ్వర్లు, రవీందర్, మాజీ సర్పంచ్ పెంద్యాల మమత రాజు, మాజీ ఎంపిటిసి మమత మోహన్, బండారి రాము, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో వినూత్న మార్పులు

**- "యు సీటింగ్ " ఆసక్తికరమైన ప్రయోగం**

**- విద్యావ్యవస్థలో మార్పులు రావాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతీవిద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెంచుకొని ప్రభుత్వం "యు సీటింగ్ " పద్ధతికి ఆదేశాలు జారీ చేసిందని, ఇందుకు అనుగుణంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతిగదిలో సీటింగ్ అమరిక "యు" ఆకారంలో ఉండే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యు సీటింగ్ వల్ల విద్యార్థులందరి కాన్సంట్రేషన్ ఉపాధ్యాయుల బోధనవైపు ఉండి వారి అభ్యసన మెరుగవుతుందని అన్నారు. తరగతి గది విస్తీర్ణం, అందులోఉండే విద్యార్థులసంఖ్యను బట్టి యు అకార సీటింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చెప్తున్న కలెక్టర్ మాటల్లోనే యు సీటింగ్ ప్రయోజనాలు తరగతిగదిలో ఈ విధానంలో కూర్చోబెడితే విద్యార్థుల మధ్య అసమానతలను తొలగిపోయి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. పాఠ్యాంశాల భోదన విషయంలో వెనుకభాగంలో కూర్చున్న విద్యార్థులను పరిశీలించడం పూర్తిస్థాయిలో వీలుకాదు కానీ యు ఆకారంలో ఈ సీటింగ్ విధానంవల్ల ప్రతి ఒక్కరిని దగ్గరగా, సులభంగా వింటున్నారా లేదా అని తెలుసుకోవచ్చునన్నారు. అలాగేబ్యాక్ బెంచి స్టూడెంట్స్, సరిగ్గా చదవరు



అని ముద్రపడిన వారిలో ఈ పద్ధతి ద్వారా వారి ఏకగ్రతను, సామర్థ్యాలను పెంపొందించ వచ్చునని, తరగతి గదిలో విద్యార్థులు స్వేచ్ఛగా కదలగల సౌకర్యం ఉంటుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తక్కువగా ఉన్న తరగతులలో, చిన్న సమూహాలలో బోధనకు, ఉపాధ్యాయుల వ్యక్తిగత పరిశీలనకు అనువుగా ఉంటుందన్నారు. విద్యార్థులను వరుసలో జతచేయడం, విద్యార్థులు వారి పక్కన కూర్చున్న వారితో సులభంగా అభ్యాసాన్ని పంచుకోవడం వీలవుతుందన్నారు. పరధ్యానంగా ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులు సులభంగా గమనించవచ్చునని, యు ఆకారంలో ఉండే సీటింగ్ ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య ఇంటరాక్షన్‌ను పెంచుతుందన్నారు. సాధారణంగా మాట్లాడటానికి ఇష్టపడని విద్యార్థులకు యు ఆకారంలో సీటింగ్ అమర్చినప్పుడు తరగతి గదిలో చురుగ్గా ఉంటారన్నారు .అంతే కాకుండా ఈ సీటింగ్ పద్ధతిలో విద్యార్థుల మనోధైర్యాన్ని మెరుగవుతుందని, ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడిని, బ్లాక్ బోర్డును, ఇతర క్లాస్‌మేట్స్‌ను చూడగలరని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థులందరితో మాట్లాడగలరని, ఇతర విద్యార్థుల మాట వినడానికి, వారితో చర్చించడానికి సహాయపడుతుందని,తరగతి గదిలో విద్యార్థులందరూ ఏం చేస్తున్నారో ఉపాధ్యాయుడు సులువుగా గమనించవచ్చునని, విద్యార్థులు తరగతుల్లో మరింత శ్రద్ధ పెట్టేందుకు సహాయపడుతుందన్నారు. సమూహ అభ్యసన సులభమౌతుందని, నలుగురు నుండి ఆరుగురు విద్యార్థులతో కూడిన చిన్న సమూహాల ఏర్పరిచవలసిన అవసరం వచ్చినప్పుడు, విద్యార్థులు త్వరగా మరొక జత డెస్క్‌ల వైపు తిరిగి ఒక సమూహాన్ని ఏర్పాటు చేసుకోనీ గ్రూప్ వర్క్ చేసుకోవచ్చునన్నారు. బహుళ తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు ఈ సీటింగ్ అమరిక విజయవంతంగా తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు తమ పాఠ్యాంశ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి, ఉపాధ్యాయులతో ముఖాముఖి సంభాషించడానికి కూడ చాలా అనువుగా ఉంటుందన్నారు. ప్రయోగాత్మకంగా అమలు అయ్యే ఈ పద్ధతి వల్ల విద్యార్థులకు మెడ లేదా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సీటింగ్‌లో మార్పు చేయాలని ఆదేశించామన్నారు. కాగా, ఇప్పటికే పాఠశాలలో అమలవుతున్న డిజిటల్ బోధన వల్ల ఎంతోమంది విద్యార్థులలో గణనీయమైన అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యాయని, ఇక యు సీటింగ్ వల్ల ప్రైమరీ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు యు టర్న్ అవ్వాలని తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు.

# మహావైభవంగా మేడారానికి రంగం సిద్ధం

**ఆదునీకరణకోసం రంగం సిద్ధం చేసిన ప్రభుత్వం,**

**పూజారుల ఆమోదంతో ఆలోచనలకు అనుగుణంగా పనులు,**

**ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను చాటేలా ఉండాలె,**

**సమ్మక్క సారలమ్మ వీరత్వా న్ని ప్రతిబింబించాల ప్రణాళిక లు,**

**సమ్మక్క సారలమ్మ గద్దెల్లో ఎలాంటిమార్పులు లేకుండ మాస్టర్ ప్లాన్**

మేడారం ప్రభాతవార్త (జూన్ 20)

వచ్చే ఏడాది జరిగే మహాజాతర అత్యంత వైభవంగా నిర్వహించుటకు రంగంసిద్ధం చేస్తున్నారు., అన్నివిధాలుగా పనులు చేపట్టెందుకోసం అన్నిశాఖలను పురమా యించారు పటిష్టమైన పనులు శాశ్వతంగా ఉండేందుకు ఇప్పటికె ముగ్గురు ప్రధాన అధికారులు ఓమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు, మహాజాతరపనులు మేడారం మెరిసిపోయెవిధంగా చేపట్టాలని నిశ్చయించారు. ఇప్పిటికె మూడుదపాలుగా మేడారం పై సమీక్షలను నిర్వహించారు, రోల్మ్యాప్, హిస్టారికల్ గా ఉండెందుకు ఏది ఎక్కడ ఉందో అధికారుల ద్వార వెల్లడించుటకు సూచించారు అకనిపెంచిన ఆమ్యాపులను చూడగానె ఇదేందో కొత్తబంగారు లోకం వలె అనిపించి చెప్పలేక



తికమక అయారు. ..

**సీతక్కమేడారం పైప్రత్యేక దృష్టి**

ఈసారి జరిగే మహాజాతరను గతంలొ కంటె వైభవంగా కొత్తహంగులతొ చేపడుతున్నారు. శిశు,సంక్షేమం, పంచాయతి రాజ్ శాఖలమంత్రి సీతక్క ప్రత్యేక దృష్టిపెట్టారంటె అవి అయితీరాల్సిందె అంటున్నారు .చేపట్టెపనులను పూజారులతొ పలుదపాలుగా సమావేశమై వాల్ల ఆలోచనలు, సూచనలను పరిగణలోకి తీసుకున్నారు. సంస్కృతి, సంప్రదాయలు ఉట్టి పడేవిధంగా పనులు ఉంటాయని చెబుతున్నారు. దేవాదాయ కమీషనర్ సైతం మేడారం సందర్సించి అలా శాఖల అధికారులతొ సమావేశం నిర్వహించి ఆదివాసి సంస్కృతి ప్రతిబించెలా జాతర ఉండాలన్నారు. అధికారులు ఒక్కసారి అవాక్కయరు. పూజారుల ఆలోచనలను మంత్రి సీతక్క ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈక్రమంలొ సి ఎం సైతం ఆమోదం తెలిపి మంత్రి సీతక్కపైనె భాద్యతలను పెట్టినట్లు తెలుస్తుంది, ..

**గద్దెలు అలాగె ఉంచి అభి వృద్ధి,**

సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెల్లొ ఎలాంటి మార్పులు, చేర్పులు ఉండభోవని మంత్రిసీతక్క, ప్రభుత్వప్రత్యేక సలహదారులు స్పష్టం చేశారు. పూజారులు ఆదుర్ద పడవద్దని ఎలాంటి అపోహలు ఉండవద్దని ఆ ఇద్దరు ప్రముఖులు స్పష్టంగా సూచించారు. ఆదివాసిల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేవిధంగా పనులు ఉండనున్నాయి. ఏది ఏమైనప్పటికి ఈసారి చేపట్టె పనులు అభివృద్ధిని కనులవిందుగా ఉండాలనేదె ప్రభుత్వం లక్షంగా పెట్టుకుంది. ఇంకా 5 నెలలే మిగిలింది. ఈసమయంలొ ఇన్నిపనులు ఏవిదంగక చేస్తారొ అనేదే సందిగ్దంగా ఉంది. పూజారులతొ నిర్వహించిన సమీక్షలొ వాల్ల ఆలోచనలను పరిగణలోకి తీసుకుని ఆచరణలొ పెట్టారు. ఈక్రమంలొ ఈవిషయం తెలపడంతొ పూజారులు సంతోషం వ్యక్తం చేశారు. ..

**మాస్టర్ ప్లాన్ తొ ముందుకు**

మహాజాతరను అభివృద్ది చేసెందుకు ఓ మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు దీనికోసం ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసినట్లు, ప్రభుత్వం సూచించినట్లు స్తానికుల సూచనలు అభిప్రాయలు, ఆలోచనల ప్రకారంగ ఈమాత్రం ప్లాన్ రూపొంచారు. మరొకసారి చివరి సమీక్ష చేసి పనులు ప్రారంభించుతకు రంగంసిద్దం చేశారు పనులు ఏవిధంగా ఉండబోతున్నాయనేది ఈసారి జరిగే సమీక్ష మేడారంలొ నిర్వహించి అందరికి తెలపాలనేది ఉద్దేశ్యంగా కనిపిస్తుంది. నిదులు మంజూరి కావడమె ఆలస్యం పనులు చేపట్టాలని మంత్రి సీతక్క ముందడుగు వేస్తున్నారు. ఇప్పటికె శాశ్వతంగా చేపట్టెపనుల్లొ క్యూలైన్ పనులు ప్రారంబించారు. ఒకదపా పూర్తయినాయి కళ్యాణ మండపం పక్కనగల క్యూలైన్ల పనులు చేపట్టవలసి ఉంది. వనంరోడ్డుకూడ పనులు ముమ్మరంగా నడుస్తున్నాయి. వర్షాలు వెనెకబడటంతొ నిలిపారు.